అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 24, ఏప్రిల్ 2026 16 పేజీలు

# జీఎస్టీకి ఎగనామం !!

**ఖమ్మం ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా అమలులో ఉన్న వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థ ప్రభుత్వ ఆదాయానికి ప్రధాన ఆధారంగా మారిన నేపథ్యంలో, ఖమ్మంలో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు, యాడ్ ఏజెన్సీలు కలిసి ఈ వ్యవస్థను తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పత్రికలలో ప్రచురితమయ్యే ప్రకటనల విషయంలో బిల్లులు లేకుండా లావాదేవీలు జరిపి జీఎస్టీ చెల్లించకుండా తప్పించుకుంటున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి.

**ప్రైవేటు విద్యాసంస్థలు-యాడ్ ఏజెన్సీల కుమ్మక్కు**

**ప్రకటనల పేరుతో ప్రభుత్వ ఆదాయానికి గండి**

**బిల్లుల్లేని ప్రకటనలతో మాయాజాలం** 16లో..












# ఆర్టీసీ సమ్మెతో ప్రజల ఇక్కట్లు

**భద్రాచలం డిపోకు చెందిన డ్రైవర్ లింగారెడ్డి ఆత్మహత్యాయత్నం**

**ఉధృతం అవుతున్న ఆర్టీసీ సమ్మెపలు పార్టీలు, ప్రజాసంఘాల మద్దతు**

**రెండో రోజు విజయవంతంగా కొనసాగిన ఆర్టీసీ సమ్మె**

**దోచుకుంటున్న ప్రైవేటు వాహనదారులు..**



ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ జేఏసీ ఇచ్చిన సమ్మెలో భాగంగా గురువారం రెండో రోజు ఆర్టీసీ సమ్మె విజయవంతంగా కొనసాగింది. తమ సమస్యలు పరిష్కారం కావట్లేదని మనస్థాపానికి గురై భద్రాచలం డిపోకు చెందిన లింగారెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఖమ్మం నగరంలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నాడు.ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆర్టీసీ సమ్మె కారణంగా సామాన్య ప్రజలు అనేక రకాల ఇబ్బందులు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు,మహిళలు చిన్న చిన్న వ్యాపారులు ఆర్టీసీ బస్సులు రాకపోకలు నిలిచిపోవడంతో వారు అనేక అవస్థలకు గురవుతున్నారు... ఆర్టీసీ సమ్మె కారణంగా బస్సులు నిలిచిపోవడంతో ప్రభుత్వ రవాణా వ్యవస్థ ఎక్కడికక్కడ స్తంభించింది. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి.గురువారం ఖమ్మంలోని పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, బస్ డిపో వద్ద పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు.ఆర్టీసీ సమ్మెకు పలు రాజకీయ పార్టీలు, పలు ప్రజాసంఘాలనాయకులు మద్దతు పలికారు.దీంతో ఆర్టీసీ ఉద్యోగులు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ సమ్మెను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వం దిగిరాకుంటే ఎన్ని రోజులైనా సమ్మె కొనసాగిస్తామని, ప్రభుత్వం వెంటనే దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ కి చెందిన కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గత సీఎం కేసీఆర్ కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన లింగారెడ్డిని పరిస్థితి గురించి కార్మిక సంఘ నాయకులు,ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం అవుతాయని ఏ ఉద్యోగులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు.

అయితే ఆర్టీసీ సమ్మె కారణంగా ప్రైవేటు వాహనదారులు తమ ఇష్టాన్నితీతంగా దోచుకుంటున్నారు. హైదరా బాదుకు వెళ్లే ప్రయాణికుల నుండి ప్రైవేటు కార్ల యజమానులు ఒక్కొక్కరి వద్ద 600 నుండి 800 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు. ఇదే అదనగా ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు కూడా సమిష్టి రీతిన ధరలను పెంచి ప్రయాణికులను దోచుకోవడం జరుగుతుంది. ఈ దోపిడీని అరికట్టాలని పలువురు ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

# సహజ మరణానికి కూడా రూ.10 లక్షల ఉచిత బీమా

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సింగరేణి ఒప్పందం**

**40 వేల మంది ఉద్యోగులకు ప్రయోజనం**



కొత్తగూడెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

సింగరేణి సంస్థ కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మరో ఇన్సూరెన్స్ పథకానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఎకౌంటు కలిగి ఉన్న సింగరేణి ఉద్యోగులకు సహజ మరణానికి కూడా గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం కింద పది లక్షల రూపాయల బీమా సొమ్మును చెల్లించడం జరుగుతుంది. ఇప్పటివరకు కేవలం ప్రమాదాల్లో మృతి చెందిన వారికి కోటి రూపాయల చెల్లించే బీమా పథకాన్ని అమలు జరుపుతున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు డైరెక్టర్ పర్సనల్, ఫైనాన్సు గౌతమ్ పోట్రు ప్రత్యేక చొరవ ఫలితంగా ఈ కొత్త ఒప్పందంపై నిర్ణయం తీసుకుంది. ఒప్పందం ప్రకారం ఇకపై సహజ మరణానికి కూడా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ అందజేయనున్నారు. అంతేకాకుండా శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ఉద్యోగులకు మరికొన్ని మంచి రాయితీలను ఈ ఒప్పందంలో పొందుపరిచారు. డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్!!ప్రాజెక్ట్) కె. వెంకటేశ్వర్లు సమక్షంలో జరిగిన ఒప్పందంలో సింగరేణి తరఫున జనరల్ మేనేజర్ (పర్సనల్) కిరణ్ కుమార్, ఎస్.బి.ఐ తరఫున డీజీఎం సి.ఎస్.పి నీలాక్షి సింగ్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో గల 40 వేల మంది ఉద్యోగుల్లో ఎక్కువ శాతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతాలు కలిగి ఉన్నారని, తమ ఖాతాలను శాలరీ ఎకౌంటుగా మార్చుకున్న వారికి ప్రమాద బీమా పథకంతో పాటు ఈరోజు నుంచి అమలులోకి వస్తున్న సహజ మరణం బీమా పథకం కూడా అమల్లోకి వస్తుందన్నారు. ఉద్యోగులందరూ చిరకాలం ఆయురారోగ్యాలతో తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ సుఖసంతోషాలతో ఉండాలి అనేదే కంపెనీ ఉద్దేశమని అయితే అనుకోని ఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలవడం కోసం ఇటువంటి బీమా పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం సి.ఎస్.పి నీలాక్షి సింగ్ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ తన ఆర్థిక లావాదేవీలను తమ బ్యాంకు ద్వారానే నిర్వహిస్తూ వస్తుందని, ఎక్కువ మంది ఉద్యోగులు తమ బ్యాంకులో ఖాతాలు కలిగి ఉన్నారని మారుమూల ప్రాంతాల్లో కూడా కార్మికుల సౌకర్యం కోసం బ్యాంకులను మరియు ఏటీఎంలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే కార్పోరేట్ శాలరీ ఖాతా కలిగిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు రూ.8,906 ప్రీమియం చెల్లిస్తే కుటుంబంలో భార్యాభర్తలతోపాటు ఇద్దరు పిల్లలకు 50 లక్షల రూపాయల ఆరోగ్య బీమా పథకాన్ని కూడా ఎస్‌బిఐ అందిస్తోందని వెల్లడించారు. సాధారణ ఆరోగ్య బీమా ప్రీమియంతో పోల్చితే చాలా తక్కువ ప్రీమియంతో దీన్ని కార్పోరేట్ శాలరీ ఖాతాదారులకు అందిస్తున్నట్లు, దీన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాలరీ అకౌంటు కలిగి ఉన్న ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం అమలు జరపడంతో పాటు ప్రమాదాల్లో పాక్షిక అంగవైకల్యం మరియు సంపూర్ణ అంగవైకల్యానికి కూడా నిబంధనల ప్రకారం కోటి రూపాయల బీమా సొమ్మును చెల్లించనున్నామని వివరించారు. రిటైర్డ్ కార్మికులకు కూడా 30 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని 70 సంవత్సరాల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ (పర్సనల్) కిరణ్ కుమార్, డీజీఎం (పర్సనల్) ముకుంద సత్యనారాయణ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ, సీనియర్ అధికారి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**రైతులతో మాట్లాడి సమస్యలపై తక్షణ స్పందన**

**అలసత్వం ప్రదర్శించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ**

పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 23



జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం భద్రాచలం మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మండల పరిధిలోని ఏడుళ్ల బయ్యారం,పోతిరెడ్డిపల్లి, గోపాలరావుపేట, బోటిగూడెం గ్రామలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను స్వయంగా పరిశీలించారు.ఏడుళ్ల బయ్యారం కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం (మాయిశ్చర్ కంటెంట్)ను తనిఖీ చేశారు. కేంద్రంలో మౌలిక సదుపాయాలు సక్రమంగా లేకపోవడంపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన కలెక్టర్ 20 రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రంకు తీసుకువచ్చినా అధికారులు స్పందించడం లేదని, మిల్ ట్యాగింగ్ పూర్తి కాలేదని కారణాలు చెబుతున్నారని రైతులు వివరించారు. దీనిపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ బాధ్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. టోకెన్ విధానం వలన రైతులకు సమయానుకూలంగా అవకాశం కల్పించి, ఎవరూ ఎక్కువ రోజులు వేచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్ ట్యాగింగ్, రవాణా ఏర్పాట్లు సమన్వయంతో జరిగేలా చూడాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 168 కొనుగోలు కేంద్రాల్లో చెక్‌లిస్ట్ విధానం తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాలలో పర్యవేక్షించి లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. అనంతరం కరకగూడెం మండలంలోని కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ధాన్యం గ్రేడ్, టోకెన్ విధానం, రైతులకు అందుతున్న సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్. మండల పరిధిలోని తోగూడెం గ్రామపంచాయతీ గోపాల్‌రావుపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. భవనాల లేఅవుట్, తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అధికారులతో చర్చిస్తూ, పనులను నాణ్యతతో, వేగవంతంగా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం కొనసాగాలని, ఎలాంటి అలసత్వం లేకుండా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు , వ్యవసాయ శాఖ అధికారులు, వైద్య శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మద్యం సేవించి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది.

**అడ్మిషన్లు తారుమారు చేస్తున్న అధ్యాపకులు..**

**.పేరు నమోదు ప్రభుత్వ కళాశాలలో..**

**చదివేది ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ కళాశా?**

**గత కొన్నేళ్లుగా ఇదే తతంగం!**

**విచారణ చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం!!**

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23(ప్రభాత వార్త)*

మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తవ్వే కొద్ది అనేక అసహ్యామైన విషయాలు, అక్రమాలు బయటకు వస్తున్నాయి. కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న, ఒకరు కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, మరొకరు అటెండర్ ఈ ఇద్దరు కలిసి ఉదయం కళాశాలకు హాజరు కాగానే గంట విధులు నిర్వహించిన అనంతరం వైన్ షాప్ లేదా బెల్ట్ షాప్లోకి వెళ్లి మద్యం సేవిస్తారు. ఇలా గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతూనే ఉంది. గతంలో కళాశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా కూడా వారు మందలించకపోవడంతో వీరిలో ఎటువంటి మార్పు కనిపించకపోగా, అడ్డు అదుపు లేకుండా పోతుంది. విద్యా బోధనలను నేర్చుకుంటున్న విద్యార్థుల ఎదుట ఇలా ప్రతిరోజు తప్పు తాగి రావడం వారికి విధుల్లో ఒక భాగంగా మారిపోయింది. కనీసం హెచ్చరించాల్సిన ప్రిన్సిపాల్ అధ్యాపకుల బృందం పట్టించుకోకపోవడంతో వీరు ప్రవర్తనలో మార్పు కనిపించడం లేదు! !!!!!

**అడ్మిషన్లు తారుమారు చేస్తున్న అధ్యాపకులు... !!!!**

!ఇదిలా ఉంటే గత కొన్ని సంవత్సరాలుగా కాలేజీలోనే అధ్యాపకుల బృందం, కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ సహాయ సహకారాలతో అడ్మిషన్లను తారుమారు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అడ్మిషన్లు స్థానిక పిండిప్రోలు కళాశాలలో నమోదైనట్లు, ఖమ్మం నగరంలోని లోని ప్రైవేట్





కాలేజీలో చదువుతున్నట్లు గ్రామస్తుల నుండి బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. మళ్లీ ఫైనల్ పరీక్షల కొరకు పిండిప్రోలు కళాశాలలో రాయిస్తున్నట్టు వినికిడి. వీటి వెనుక అసలు మతలాబు ఏంటా అని వారు ప్రశ్నిస్తున్నారు? ఇన్ని సంవత్సరాలు ఈ తంగాన్ని ఎవరి కంట పడకుండా అధ్యాపకుల బృందంతో పాటు స్థానిక అటెండర్లు కప్పిపుచ్చిన, చివరికి వారే కళాశాలకు హాజరు కాకున్నా హాజరు వేస్తున్నారని తేలిపినట్టు తెలుస్తుంది. గత ఐదు రోజుల క్రితం స్థానిక విద్యార్థిని కాలేజీ టాపర్ అని కలెక్టర్ చేత సన్మానం చేయించి, కలెక్టర్ నే తప్పుదోవ పట్టించారని వారు సోషల్ మీడియా వేదికగా కొందరు తెలుపుతున్నారు. ఇట్టి విషయం సోషల్ మీడియా వేదికగా బహిరంగంగా బయటికి రావడమే కాకుండా స్థానికంగా వినిపిస్తున్న బలమైన వినికిడి. ఇట్టి విషయంపై జిల్లా యంత్రాంగం కళాశాలలో విచారణ చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## ఆర్కే పురం పాఠశాల ఉపాధ్యాయులనుఘనంగా సన్మానించిన ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు

*కామేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు రత్న కిరణ్, సహ ఉపాధ్యా యురాలు సుశీల ను గురువారం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సి ఆర్ కార్యక్రమం అమలులో ఆర్కే పురం పాఠశాల మండ ల స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక కావడం,ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ప్రశంస అవార్డులను పొందడంతో వారు వారిని ఘనంగా సన్మానించారు.ఉపాధ్యా యుల కృషి పట్టుదల,ప్రత్యేక చొరవను కామేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం ఏ.శైల, సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి ్మ,గ్రామ పెద్దలు భాగం రంగారా వు,సూదనపు కోటయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు,సిబ్బంది ప్రశంసించా రు.ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు రెండు ఉత్తమ



అవార్డులు రావడం అభి నందనీయమన్నారు.అనంతరం బడి బాట కార్యక్ర మాన్ని నిర్వహి ంచా రు.ఉపా ధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రజా ప్రతిని ధులు, గ్రామస్తులు పాల్గొ న్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

*చంద్రుగొండ ప్రభాతవార్త*

వడదెబ్బతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన పనితి వెంకటేశ్వర్లు (58) వృత్తిరీత్యా వ్యవసాయ కూలీ, బుధవారం తన ఇంటి పరిసరాలను పరిశుభ్రం చేసి ఇంటి చుట్టూ కంచె కట్టే క్రమంలో వడదెబ్బకు గురయ్యాడు. దీంతో వాంతులు విరేచనాలు కావడంతో 108 వాహనం ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వాంతులు విరోచనాలు ఎక్కువ అవడంతో రాత్రి 12 గంటలకు సమయంలో 108 వాహనం ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు వెంకటేశ్వర్లు ను పరిశీలించి చూడగా అప్పటికే మృతి చెందినట్లుగా తెలిపారు. దీంతో ఆ కుటుంబంలో ఒక్కసారిగా విషాద ఛాయ లు అలుముకున్నాయి. మృతుడికి భార్య గౌరమ్మ, కుమారుడు నాగార్జున ఉన్నారు.భార్య ఫిర్యాదు మేరకు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకి అప్పగించినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు

## ప్రియుడు ఇంటి ముందు ప్రియురాలి దీక్ష..

**పాల్వంచలో ఉద్రిక్తత.**

*పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23,ప్రభాత వార్త :*

పాల్వంచ మండలంలోని బొల్లెరుగూడెంలో ప్రేమ వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది. ప్రియుడు వివాహానికి నిరాకరించడంతో ప్రియురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి అతని ఇంటి ముందు టెంటు వేసి దీక్షకు దిగింది.బాధితురాలు షన్విత తెలిపిన వివరాల ప్రకారం, ప్రేమ పేరుతో



మాయ మాటలు చెప్పి ఆరు సంవత్సరాలుగా తనను శారీరకంగా, ఆర్థికంగా ఉప యోగించుకున్నాడని ప్రియుడు రావురి శ్రీరామ్‌పై ఆరోపించింది. ఇప్పుడు పెళ్లి చేసుకోవాలని కోరితే నిరాకరిస్తున్నాడని ఆమె వాపోయింది.ఇదిలా ఉండగా, పెళ్లి విషయంపై ఒత్తిడి రావడంతో శ్రీరామ్ నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం. అయితే, అవి నిద్ర మాత్రలు కాకుండా పారాసెటమాల్ మాత్రలు మాత్రమే తీసుకుని నాటకం ఆడుతున్నాడని బాధితురాలి తల్లి జ్యోతి ఆరోపించారు.ఈ ఘటనపై ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

*వైరా, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త:)*

వైరా మున్సిపాలిటీ 20 వార్డ్ శాంతినగర్ గవర్నమెంట్ స్కూల్2025లాస్ట్ వర్కింగ్ డే సందర్భంగా క్లాసులో ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన వార్డు కౌన్సిలర్ వరలక్ష్మి ్మ శ్యాంబాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరూ చక్కగా చదువుకుని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా వేసవికాలం సందర్భంగా ఎండలలో ఎక్కువగా తిరగవద్దని



చెరువులు కుంటల దగ్గరికి వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి రామకృష్ణారెడ్డి టీచర్ తరుణ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు




## ట్రాక్టర్ డ్రైవర్ నిరక్ష్యానికి నిండు ప్రాణం బలి

**ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీ....**

**సింగరేణి మండల వాసి వేముల భాగ్యలక్ష్మి మృతి**

*కారేపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

ఖమ్మం ఇల్లందు రహదారి మార్గంలోట్రాక్టర్ డీ కొట్టడంతో సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన వేముల భాగ్యలక్ష్మి ్మ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం పాత లింగాల స్టేజి వద్ద చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.



సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన వేముల భాగ్యలక్ష్మి ్మ (33) ఆమె భర్త వేముల గోవిందరాజులు బైక్ పై మాదారం నుండి ఖమ్మం వెళ్లే క్రమంలో ఇల్లెందు ఖమ్మం ప్రధాన రహదారి పాత లింగాల స్టేజి వద్ద వారు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది.బైక్ పై వెనుక కూర్చున్న భాగ్యలక్ష్మి ్మ ట్రాక్టర్ డీ కొనడంతో కింద పడిపోయింది.దీంతో ట్రాక్టర్ టైర్ ఆమె తలపై ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందింది.పాత లింగాల చెరువు నుండి జాస్తిపల్లి వైపు మట్టి తోలకాలు జోరుగా జరుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్ పాత లింగాల స్టేజి వద్ద రోడ్డు దాటే క్రమంలో నిరక్ష ్యంగా ఉండడం వల్లే మోటార్ సైకిల్ ని ఢీ కొట్టి మహిళా మృతికి కారణమైనట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.కాగా వేముల భాగ్యలక్ష్మి ్మ మృతితో మాదారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## తపాలా కార్యాలయంలో చోరీకి యత్నం

**లాకర్ తెరవడంలో విఫలమైన యత్నం**

*కారేపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

గుర్తు తెలియని దొంగలు తపాలా కార్యాలయంలోకి చొరబడి బుధవారం రాత్రి లాకర్ పగలగొట్టే యత్నం విఫలం కావడంతో పరాలైన సంఘటన సింగరేణి మండలం లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తేసింగరేణి మండల కేంద్రం కారేపల్లిశివాలయం సమీపంలోని ఉప తపాలా కార్యాలయంలో



అర్ధరాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. స్థానికుల తెలిపిన సమాచారం ప్రకారం గుర్తుతెలియని దొంగలు ఉప తపాల కార్యాలయం తలుపులు బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించారు. పోస్ట్ ఆఫీస్ లోపల ఉన్న లాకర్ను తెరవడానికి యత్నించి విఫలమైనట్లు తెలుస్తున్నది. లాకర్ తెరుచుకోకపోవడంతో ప్రయత్నం విఫలమైనట్లు భావించి అక్కడి నుంచి పరారయ్యారు. గురువారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది కార్యాలయానికి రాగానే తలుపులు ధ్వంసం చేసినట్లు గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న కారేపల్లి పోలీసులు విచారణ చేపట్టారు.

## ప్రమాదవశాత్తు మొక్కజొన్న తోట దగ్ధం

*నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:*

గువ్వలగూడెం గ్రామంలో గురవయ్య అనే రైతుకు చెందిన మొక్కజొన్న తోట గురువారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినా మంటలు అదుపు చేయలేకపోయారు. ఈ సమాచారం అందుకున్న నేలకొండపల్లి ఫైరింజన్ సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. బాధిత రైతు దాదాపు రెండు ఎకరాలు మొక్కజొన్న తోట దగ్ధమైనట్లు పేర్కొన్నారు.



# డిజిటల్ సేవలు వినియోగంతో గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు సేవలు పారదర్శకం

- సారపాకలో అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ
- 84 కేంద్రాలకు డిజిటల్ బలోపేతం
- సేవలు మరింత పారదర్శకం
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**సారపాక,ప్రభాతవార్త:** డిజిటల్ సేవల వినియోగంతో గర్భిణీలకు



చిన్నారులకు సేవలు పారదర్శకంగా మారతాయని పెనపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ ఉపాధ్యాయులకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. మండల పరిధిలోని 84 అంగన్వాడీ కేంద్రాల ఉపాధ్యాయులకు స్మార్ట్ ఫోన్లు అందజేయడం ద్వారా ప్రభుత్వ సేవలు వేగంగా మారుతాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో 4జి డిజిటల్ సాంకేతికత వినియోగం పెరగడం వల్ల చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు అందే సేవలు మరింత పారదర్శకంగా మారుతాయని పేర్కొన్నారు. అలాగే అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సదుపాయం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. మండలంలో ఇప్పటికే పలు అంగన్వాడీ భవనాలు నిర్మించామని అన్నారు. ఐటిసి సిఎస్ఆర్ నిధులతో సారపాకలో మరో నాలుగు అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. అంగన్వాడి టీచర్ భారతి తమకు ఇందిరమ్మ



ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడంతో మండల హౌసింగ్ ఏఈకి దరఖాస్తు అందజేయాలని అర్హులైన అంగన్వాడీ టీచర్లకు ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపకు ఏదో ఒక రూపంలో అన్నారు. ముఖ్యంగా మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలిచిన తొలిరోజే మహాలక్ష్మి ్ర పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. అంగన్వాడి టీచర్ల సమస్యలు జీతాల పెంపు పై ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ అధికారి టీ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ ఉపేందర్, గృహనిర్మాణ శాఖ సహాయ ఇంజనీర్ ఉదయ్ కిరణ్, సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, జిల్లా కార్యదర్శి వారాల వేణు, ఉప సర్పంచ్ కన్నదారి రమేష్, సర్పంచులు మంద నాగరాజు, మంగమ్మ, పోతునూరి సూరమ్మ, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, నాయకులు ఇంగువ రమేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎడమకంటి సుధాకర్ రెడ్డి, భజన ప్రసాద్, సోషల్ మీడియా సమన్వయకర్త, దుబుకు రాము, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడమకంటి పిచ్చిరెడ్డి, తిరుపతి చంటి, కాటం వెంకట్రామిరెడ్డి,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, నాగిరెడ్డి, సూపర్వైజర్ లు , టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: సర్పంచ్ తాటివాని

- ఉపాధి కూలీలకు మెడికల్ కిట్లు మంచినీరు అందజేత

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ఉపాధి కూలీలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కృష్ణ సాగర్ సర్పంచ్ తాటి వాణి అన్నారు. కృష్ణ సాగర్ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని గురువారం ఆమె ఉప సర్పంచ్ మోహన్, కార్యదర్శి నాగిరెడ్డి లతో కలిసి సందర్శించారు. కూలీలకు మంచినీరు, మెడికల్ కిట్లు అందజేశారు. వడదెబ్బ తగలకుండా తరచూ మంచినీరు తాగాలని, డిహైడ్రేషన్ ప్రభావం పడకుండా జాగ్రత్త వహించాలి అని ఆమె అన్నారు. ఉపాధి పనుల ను గ్రామంలో ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఉపాధి కూలీల కు ప్రభుత్వం 45 రోజుల్లో మహిళలకు సంక్షేమ పథకాలు అందించనున్నదని ఆమె అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీలను సందర్శించారు. నర్సరీలో మొక్కలకు సరిపడా నీరు అందించాలని




సూచించారు. అనంతరం గ్రామంలోని ఎస్టీ కాలనీ లో ఉన్న ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు రాజేష్ అంతోటి కృష్ణ లీల, సురేష్, మడకం దేవయ్య ,ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతరావు గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సీతారాంపురం లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో గురువారం పేరెంట్ టీచర్స్ సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ నీరజ్ యాదవ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు ముందుగా గిరిజన సమరయోధుల యొక్క చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించి సమావేశాన్ని ప్రారంభించారు ఏకలవ్య స్కూల్ యొక్క అచీవ్ మెంట్స్ మరియు విద్యార్థులు సాధిస్తున్న విజయాలను తల్లిదండ్రులకు వివరించారు ఏకలవ్య పాఠశాలలో నాణ్యమైన విద్య వసతి భోజన సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు అలాగే తల్లి దండ్రులు పాఠశాల సిబ్బంది కి వారి యొక్క సలహాలు సూచనలను ఇవ్వడం జరిగింది.



# భద్రాద్రి రామయ్యకు రూ.30 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు సమర్పణ

- అందజేసిన సికింద్రాబాద్‌కు చెందిన భక్తులు



**భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి గురువారం సికింద్రాబాద్‌లోని సీతారాంనగర్‌కు చెందిన ఆదిత్య, వారి కుటుంబ సభ్యులు రూ.30 లక్షలు విలువ చేసే మూడు బంగారు ఆభరణాలను సమర్పించారు. ముందుగా వారు ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావుకు బంగారు ఆభరణాలను అందజేశారు. ఈ ఆభరణాలను భద్రాద్రి రామయ్యకు నిర్వహించే వివిధ సేవల్లో ఉపయోగించాలని వారు కోరారు.




# .భద్రాచలంలో కొనసాగుతున్న ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

- అర్ధరాత్రి కార్మికుల టెంట్‌ను తొలగించిన పోలీసులు
- ఆర్టీసీ ఇన్‌గేటు వద్ద నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న కార్మికులు
- తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ఆందోళన

**భద్రాచలం,ప్రభాతవార్త:** భద్రాచలంలో ఆర్టీసీ సమ్మె కొనసాగుతోంది.



బుధవారం అర్ధరాత్రి సమయంలో పోలీసులు ఆర్టీసీ ఇన్‌గేటు వద్ద కార్మికులు నిరసన తెలిపేందుకు వేసుకున్న టెంటును తొలగించారు. ఈ సమయంలో టెంట్ తొలగించవద్దని విజ్ఞప్తి చేసినా పోలీసులు వినలేదు. అలాగే గురువారం నాడు డిపో ఇన్‌గేటు వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గూడూరు సత్యనారాయణ, భద్రాచలం ఆర్టీసీ జేఏసీ చైర్మన్ బర్ల మణారావులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండుల సాధించే వరకు సమ్మెను కొనసాగిస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో తమ మద్దతు తీసుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పుడు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే విషయం మరిచిపోయిందని, గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను సైతం పట్టించుకోవడం లేదన్నారు. అలాగే సిబ్బందిని క్రమంగా తగ్గించేందుకు ఈవీ వాహనాలను ప్రోత్సహిస్తున్నారని, జిల్లాల్లోని ఆర్టీసీ డిపోలలో సిబ్బందిపై పని ఒత్తిడి పెరగడంతో పాటు అనారోగ్య సమస్యలు పెరుగుతున్నా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందన్నారు. తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనని అన్నారు. గురువారం భద్రాచలం ఆర్టీసీ ప్రాంగణం అంతా ఆంధ్రా బస్సులతో కళకళలాడింది. ప్రయాణీకులు సైతం ఎక్కువగానే కనిపించారు. ప్రయాణీకుల రద్దీని బట్టి మరింతగా బస్సులను పెంచే సూచనలు సైతం కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా భద్రాచలం డిపోకు చెందిన బస్సులు ఖమ్మం, కొత్తగూడెం, చర్ల మార్గాల్లో 22 అద్దె బస్సులు, 23 ఆర్టీసీ బస్సులను కాంట్రాక్టు డ్రైవర్లతో నడిపారు. అలాగే కొందరు తాత్కాలిక కండక్టర్లను సైతం విధుల్లోకి తీసుకొని వారితో బస్సుల్లో టికెట్లు కొట్టిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కేకే ప్రసాద్, యాకయ్య, ఎం.ఎస్.రావు, జున్ను రవి, పోకల సురేష్‌లు పాల్గొన్నారు.

# విదేశాల్లో ఉద్యోగాల కోసం గిరిజన యువత దరఖాస్తు చేసుకోండి

**భద్రాచలం,ప్రభాతవార్త:** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ హైదరాబాద్ ద్వారా ఆస్ట్రేలియా, జర్మనీ, ఓమన్ వంటి విదేశాలలో ఉద్యోగాల కోసం గిరిజన నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. స్ప్రే పెయింటర్ ఉద్యోగాల కొరకు 100 ఖాళీలు, ప్యానల్ బీటర్ ఉద్యోగాల కొరకు 100 ఖాళీలు కలవని, ఐటిఐ డిప్లొమా మెకానికల్ ఇంజనీరింగ్ లో ఏడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, సంవత్సరానికి 48 లక్షల చొప్పున వేతనం ఉంటుందని, ఆటోమేటిక్ మెకానిక్ లగ్జరీ కార్స్ ఉద్యోగాల కొరకు వంద ఖాళీలు కలవని, ఐటిఐ డిప్లమా మెకానికల్ ఇంజనీరింగ్ ఆటోమేటివ్ మెకానిక్ లో ఏడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. సంవత్సరానికి 48 లక్షల రూపాయల వేతనం ఉంటుందని, వెల్డర్ పోస్టులో వంద ఖాళీలు కలవని, ఎస్ఎస్సి ఇంటర్ డిప్లొమా ఇన్ బిల్డింగ్ ఫ్యాబ్రికేషన్ మెకానికల్ రిలేటెడ్ ట్రేడర్స్‌లో ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, సంవత్సరానికి 48 లక్షల రూపాయల వేతనం ఉంటుందన్నారు. అలాగే ట్రాన్స్ మిషన్ లైన్ టెక్నీషియన్ పోస్టులో 20 ఖాళీలు కలవని, ఐటిఐ డిప్లమా బ్యాచులర్స్‌లో కనీసం రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, సంవత్సరానికి 36 లక్షల రూపాయల వేతనం ఉంటుందని, ఎలక్ట్రీషియన్ పోస్టులో 120 ఖాళీలు కలవని, ఐటిఐ ఎలక్ట్రిషన్ లో రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, సంవత్సరానికి 33 లక్షల రూపాయల వేతనం ఉంటుందని, నర్సెస్ పోస్టులో 90 ఖాళీలు కలవని, బిఎస్సి నర్సింగ్ లేదా జిఎన్ఎమ్ కోర్సు చేసి ఉండాలని, సంవత్సరానికి 24 లక్షల రూపాయల వేతనం ఉంటుందని ఆయన అన్నారు.

## పద్మశాలి యువజన సంఘము ఉపాధ్యక్షుడిగా గణేష్ బాబు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘము ఉపాధ్యక్షుడిగా స్థానిక రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన పొన్న గణేష్ బాబు నియమితులయ్యారు. ఈమేరకు గురువారం భద్రాచలంలోని పద్మ శాలి సంఘము భవన్ లో మాజీ ఆల్ ఇండియా యూత్ ప్రెసిడెంట్ గుండేటి శ్రీధర్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, కొత్తగూడెం ఈ సి మెంబర్ సామంతుల నరేష్ సమక్షంలో గణేష్ బాబుకి పదవి బాధ్యతలు



అప్పగించటం జరిగింది. నియామక పత్రాన్ని అందించారు. పద్మశాలి సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ప్రభుత్వ మొండివైఖరి వల్లే సమ్మె

- ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి
- అసెంబ్లీలో కార్మికుల పక్షాన గళం వినిపించా.. వినిపిస్తా
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

ప్రభుత్వ మొండివైఖరి వల్లే ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె నేపథ్యంలో, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు గురువారం కొత్తగూడెంలోని ఆయన నివాసంలో కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం సరికాదని, వారి పొట్టకొట్టే చర్యలను



మానుకోవాలని సూచించారు. ఎన్నికల హామీల అమలు కోసం కార్మికులు చేపట్టిన ఈ ఆందోళనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సమ్మె వల్ల ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకముందే ప్రభుత్వం చర్చలు జరపాలని, లేనిపక్షంలో అసెంబ్లీలో కార్మికుల పక్షాన గళం వినిపిస్తామని హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం క్షేత్రస్థాయిలో కూడా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు.

## పాల్వంచ విద్యార్థిని సాయి భవిష్య శ్రీకు జాతీయ స్థాయి రెండో ర్యాంకు

పాల్వంచ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:



ఒలింపియాడ్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన 2025-26 విద్యా సంవత్సరానికి చెందిన నేషనల్ టాలెంట్ టెస్ట్‌లో పాల్వంచకు చెందిన విద్యార్థిని సాయి భవిష్య శ్రీ జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. పాల్వంచ నెహ్రూనగర్‌కు చెందిన అంబడిపూడి నరేందర్-శ్రీలత దంపతుల కుమార్తె అయిన సాయి భవిష్య శ్రీ ప్రస్తుతం నారాయణ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో బుధవారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి, ఈటెక్నో ఆర్ డి హెడ్ అనిల్ కుమార్, ఈచాంప్స్ ఆర్ డి హెడ్ స్వాతి లక్ష్మి, ఏజీఎం రాంకీ చేతుల మీదుగా విద్యార్థినికి కంప్యూటర్ ట్యాబ్, మెడల్, షీల్డ్ మరియు సర్టిఫికెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన పాల్వంచ నుంచి జాతీయ స్థాయి ర్యాంకు సాధించడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థిని విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, క్రమశిక్షణతో కూడిన విద్యార్థుల భవిష్యత్తు ఎంతో ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజ వేయడానికి విలువలతో కూడిన విద్య అందించడంలో నారాయణ యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు, ఈటెక్నో కోఆర్డినేటర్ ప్రవీణ్, ఈచాంప్స్ కోఆర్డినేటర్ వినోద లక్ష్మి, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి..

- విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ..
- కార్పొరేటర్ శ్రావణి

సుజాతనగర్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ 21 వ డివిజన్ పరిధిలో గల దేగలమడుగు ఎంపీపీ పాఠశాల లో వార్షిక పరీక్షలు ముగించుకున్న విద్యార్థులకు ప్రగతి పత్రాల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రావణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవులు మొదలు అవుతున్న నేపథ్యంలో పిల్లలు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని అన్నారు. సెల్ ఫోన్ , కంప్యూటర్ , టీవీలలో ఆటలు ఆడకుండా క్రీడా మైదానంలో ఆటలు ఆడుకోవడం వల్ల వివిధ క్రీడల్లో నైపుణ్యం తో పాటు ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని సూచించారు. విద్యార్థులు బాల్యదశ నుండి సామాజిక



మాధ్యమాలకు దూరంగా ఉండే క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్న గొప్ప సంకల్పంతో కార్పొరేటర్ దంపతులు చింతలపూడి సాయి కుమార్, శ్రావణి మరియు కంచర్ల కామేశ్వరరావు సౌజన్యంతో పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల కు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులకు విద్యార్థులు , ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది మరియు గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అఖిల్ నందన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 34వ డివిజన్ కార్పొరేటర్ భట్టు విజయలక్ష్మి, భట్టు లక్ష్మణ్ నాయక్‌ల కుమారుడు అఖిల్ నందన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. గురువారం 34వ డివిజన్ కరకవాగులోని విజయలక్ష్మి నివాసానికి వెళ్లిన మంత్రి, బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం అఖిల్ నందన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ



డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, బరిపటి వాసుదేవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోండం వెంకన్న గౌడ్, అలాగే కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, పి నరహరి, వై వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, ఉండేటి శాంతివర్ధన్, ధర్మసోత్ ఉపేందర్, అశోక్, ఉండేటి ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పైడిపల్లి మహేష్ జన్మదిన వేడుకలు

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాహుల్ గాంధీ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైడిపల్లి మహేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచలో ఉన్న కొత్వాల స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మహేష్ సేవలను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, బరిపటి వాసుదేవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, సయ్యద్ యాకుబ్, ఉండేటి శాంతి వర్ధన్, అశోక్, షేక్ షఫీ, మాలోత్ కోటి నాయక్, బూసి శ్రీనివాస్, బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వేంసూర్‌లో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ ఫక్రుద్దీన్

**వేంసూర్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వేంసూర్ గ్రామ పంచాయతీ లో సర్పంచ్ మొహమ్మద్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో వేంసూరు మండల ప్రజా పరిషత్ ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వేంసూర్ మండల తహసిల్దార్,గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. తహసీల్దార్ మాణిక్యరావు మాట్లాడుతూ.సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయం వేసవి కాలంలో ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించడం హర్షదాయకమని,




ఆఫీసులకు వచ్చే వారికి, బాటసారులకు ఎంతో ఉపయోగపడుతుందని, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, కిషోర్, రాము, గ్రామ ప్రజలు, పత్రికా విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య శిబిరాలను సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- కంటి వైద్య శిబిరంలో చైర్పర్సన్ సుజాత**



**మధిర ఏప్రిల్ 23 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలతో దెందుకూరు పిహెచ్సి వైద్యాధికారి పృధ్వి నాయక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కంటివైద్యులు రాజశేఖర్ ఆధ్వర్యంలో అంబారుపేట గ్రామంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ బెజ్జం రాజు తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. మధిర ఏరియా ఆసుపత్రిలో అన్ని వైద్య సేవలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయి వైద్య సేవలను మరింత మెరుగైన రీతిలో అందించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభుత్వం, నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలి, ఈ శిబిరాల్లో నిపుణులైన వైద్యులతో ఉచిత కంటి పరీక్షలు, కళ్లద్దాల పంపిణీ, కంటి శుక్లం వంటి వాటికి ఉచిత శస్త్రచికిత్సలు, మందులను అందిస్తారు అని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు, ఆర్థిక స్థోమత లేని వారికి, వృద్ధులకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి వారి ఈ సేవలను నియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.వెంకటేశ్వర్లు, లంకాకొండయ్య, సుబ్బలక్ష్మి వృ.ఏఎన్ఎంలు భారతి, రత్న మాల, రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు, టీబీ యూనిట్ సిబ్బంది సంధీఫ్ శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన మల్లు నందిని

**మధిర ఏప్రిల్ 23 (ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యుడు కంభంపాటి గార్లపాటి శ్రీను ఆధ్వర్యంలో నూతనంగా పట్టణంలో ఏర్పాటు చేసిన అమ్మ ఆసుపత్రిని అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లు నందిని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దినదిన అభివృద్ధి చెందుతున్న మధిర ప్రాంతంలో ప్రజలకు ఆధునిక వైద్య సేవలను అందించేందుకు జరుగుతున్న కృషిని వైద్యులను ఆమె అభినందించారు. పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే నియోజకవర్గ పరిధిలో వైద్యం కోసం వచ్చే వారికి నాణ్యమైన వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించేందుకు కృషి చేయాలని ప్రత్యేకించి చిన్నపిల్లల వైద్యం విషయంలో వైద్యులు ఈ అంశాన్ని గుర్తించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోనా ధని కుమార్ ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి రామనాథం ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావుమండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూరంశెట్టి నాగభూషణం కోన దామోదరావు విశ్రాంత



డిఎంహెచ్వో డాక్టర్ కొండలరావు కౌన్సిలర్లు చారులత వెంకటరమణ వైవి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించి డిఆర్డిఏ పిడి కే శ్రీరామ్

**బోనకల్, ప్రభాతవార్త:** మండలం లోని బోనకల్.ముష్టికుంట్ల. పెద్ద బీరవల్లి.గ్రామల లోని ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఏ పిడి కే శ్రీరామ్. కూలీలతో మాట్లాడి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పని ప్రదేశాలలో టెంట్ వెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కూలీలు తమకు వేతనాలు పడడం లేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కూలీల సంఖ్య పెంచాలని పంచాయతీ కార్యదర్శి సైదులు ఫీల్డ్ అసిస్టెంట్ మున్ని ని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. నర్సరీ నిర్వహణ చాలా బాగుందని వనసేవకున్ని, పంచాయతీ కార్యదర్శి సైదులు, వన సేవకుడు మోలాలిని అభినందించారు. మొక్కల పెంపకం లో అన్ని నర్సరీలకు ఈ నర్సరీ ఆదర్శంగా ఉందన్నారు. వన సేవకుని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బానోతు జ్యోతి.



బానోత్ కొండ.సర్పంచ్ పిల్లమర్రి నాగేశ్వరరావు ఉపసర్పంచ్ సీతయ్య.చింతల చెరువు కోటేశ్వరరావు. ఎంపీడీవో రమాదేవి.టెక్నికల్ అసిస్టెంట్ సురేష్. ఎపిఒ కృష్ణకుమారి.పంచాయతీ కార్యదర్శులు కోలా రాజేశ్వరి.సైదులు.ఫీల్డ్ అసిస్టెంట్ మున్ని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

**- సంఘీభావం ప్రకటించిన టిఆర్ఎస్ సీపీఐ రైతు సంఘం**

**- పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు**

**మధిర ఏప్రిల్ 23 (ప్రభాతవార్త):** రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని టిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె రెండో రోజు గురువారం డిపో వద్దకు చేరుకున్న ఆయన పార్టీ నాయకులు కార్మికులకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని కార్మికులను ప్రభుత్వ సంస్థగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆర్టీసీ సంస్థ ను కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఆ హామీని విస్మరించి కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్మికులు శాంతియుత వాతావరణంలో పోరాటాన్ని నిర్వహించాలని ఎటువంటి అఘాయిత్యాలకు ఆత్మహత్యలకు పాల్పడవద్దని తమ పార్టీ కార్మికుల పక్షాన సమస్య పరిష్కారం అయ్యేవరకు అండగా ఉంటుందని లింగాల తెలిపారు.

**- సిపిఐ రైతు సంఘం మద్దతు..**

ఆర్టీసీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు సిపిఐ పార్టీ తో పాటు అనుబంధ రైతు సంఘం సంఘీభావం మద్దతు ప్రకటించింది. సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర బదులు రమేష్ సిపిఐ జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు వెంగళ ఆనందరావు నువ్వు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే కార్మికుల



సమస్యలను పరిష్కరించేందుకు చర్చలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**- పటిష్టమైన బందోబస్తు..**

ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో మధిర డిపో పరిధిలో వైరా ఏసిపి ఎస్ సారంగపాణి నేతృత్వంలో ప్రతిష్ట పోలీసులు కొనసాగిస్తున్నారు. రెండో రోజు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కార్మికులు క్షణికావేశంలో ఆత్మహత్యయత్నాలకు పాల్పడిన సంఘటనలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు కార్మికులకు అవగాహన కల్పించడంతోపాటు నాయకుల కదలికలపై దృష్టి సారించారు. డిపో నుండి అద్దె బస్సులను తిప్పేందుకు యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలను అందుకున్న కొంతమంది నాయకులను సిబ్బందిని పోలీసులు నిలువరించి పరిస్థితిలను చక్కదిద్దారు. ఎటువంటి అనివార్య సంఘటనలు జరగకుండా రాజకీయ పార్టీల నాయకులు ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు సంయమనంతో వ్యవహరించాలని ఏసిపి సారంగపాణి కోరారు.




# జానకిపురంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాయల నాగేశ్వరరావు

**బోనకల్, ప్రభాతవార్త:** మండలంలోని పెద్ద బీరవెల్లి సొసైటీ పరిధిలో



జానకిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని బట్టి విక్రమార్క ఆదేశాలతో ప్రారంభించి ప్రసంగిన్చిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నాగేశ్వరరావు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. మదిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు.మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. తెలంగాణ పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు ఆత్మ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు సొసైటీ పరిధిలోని రైతు సోదరులు నాయకులు మొదలైన వారు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించటం చట్టం కోసం కాదు..

**- మీ ప్రాణం కోసం అతివేగం ప్రమాదకరం**

**- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం**

**- అశ్వాపురం ఎస్ఐ రాజేష్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 23;** సీతారాంపురం గ్రామ సమీపంలో



ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలను ఆపి, ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ను భారంలా భావించవద్దని, అది ఒక రక్షణ కవచమని పేర్కొన్నారు.ప్రమాదం ఎప్పుడు, ఏ రూపంలో వస్తుందో ఎవరూ ఊహించలేరు. తలకు దెబ్బ తగిలితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువ. అందుకే హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని, హెల్మెట్ ధరించటం కేవలం చట్టం కోసం కాదని, మీ రక్షణ కోసమేనని, అతివేగం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాల నివారణే మనందరి లక్ష్యమని, ప్రమాద రహిత సమాజాన్ని అందరం కలిసి నిర్మిద్దామని వాహనదారులకు అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేవలం జరిమానా వేయడమే పోలీసుల ఉద్దేశ్యం కాదని, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నదే తమ ఆకాంక్ష అని ఆయన అన్నారు.

# సేవలో ముందంజలో ఆద్య లేడీస్ లయన్స్ క్లబ్

**- భవానికి అండగా గొడుగు పంపిణీ**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:** అశ్వాపురం లోని మెయిన్ రోడ్ టిడిపి సెంటర్ వద్ద పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న భవాని అనే మహిళకు ఆద్య లేడీస్ లయన్స్ క్లబ్ తరఫున గొడుగు పంపిణీ చేయడం జరిగింది. మండుతున్న ఎండల్లో ఆమెకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సజ్జా సాహిత్య, సెక్రటరీ వీర కుమారి, సభ్యులు ముత్తినేని సుజాత, బొల్ల హైమావతి పాల్గొన్నారు. సమాజ సేవలో భాగంగా ఆద్య లేడీస్ లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అవసరమైన వారికి సహాయం అందిస్తున్నందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల ఈ సేవా స్ఫూర్తి మరింత మందికి ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు.

# అవిశ్రాంత శ్రామికుడు.. ఈ సిఐ సారు..!

**- నేరాలు కట్టడిలో నాగరాజు మార్క్**
**- శాంతి భద్రతల విషయంలో రాజీలేని పోరాటం**
**- ప్రలోభాలకు లొంగని వ్యక్తిత్వం**
**- అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం**
**- నిజాయితీ, ముక్కు సూటితనమే ఆయన తత్వం**
**- రాత్రి ll గంటలు అయితే పట్టణం నిర్మానుష్యం**
**- స్వేచ్ఛ, ప్రశాంతతను అనుభవిస్తున్న భద్రాద్రి ప్రజానీకం**
**- విధుల్లో చేరి సంవత్సరం పూర్తి చేసుకున్న సీఐ నాగరాజుపై ప్రభాతవార్త స్పెషల్ స్టోరీ..**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :





భద్రాచలం పట్టణం అనగానే గుర్తొచ్చేది పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం. ఈ తరుణంలో ఆధ్యాత్మికత ఎక్కువగా విరాజిల్లుతుందని భావిస్తుంటారు అందరూ. ఇక్కడ ఉద్యోగం చేసే ఏ అధికారి అయిన భద్రాద్రి రాముల వారి పాదాల చెంత పనిచేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తుంటారు. కానీ అన్ని శాఖల్లో కెల్లా అధికమైన ఒత్తిడిని భరించేది ఒక్క పోలీస్ శాఖ నే. దీనికి కారణం భద్రాచలం పట్టణం మూడు లేదా నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు కావడంతో భద్రాచలంలో రకరకాల వ్యక్తులు నివసిస్తుంటారు. వారి వ్యక్తిత్వాలు వేరు. దీంతో అనుక్షణం మనస్పర్ధలు కారణంగా గొడవలు రేకెత్తడం వంటివి జరుగుతుంటాయి. ఈ తరుణంలో క్రైమ్ రేట్ కాస్త భద్రాచలంలో అధికంగానే ఉంటుంది. ఈ సమయంలో సరిగ్గా సంవత్సరం క్రితం భద్రాచలం పట్టణ సీఐగా బాధ్యతలు తీసుకున్నారు నాగరాజు.

### - అవిశ్రాంత శ్రామికుడు.. ఈ సిఐ సారు

నాగరాజు సీఐగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో భద్రాచలంలో గందరగోల పరిస్థితి. భద్రాచలం పోలీస్ స్టేషన్లోనే కొందరు సీనియర్ల ఆధిపత్య పోరు, ఖాకిల మధ్య సమన్వయం లేకపోవడం వంటివి గ్రహించి తన సమయస్ఫూర్తితో, మేధాశక్తితో పాలనను గాడిలో పెట్టారు. సిఐ గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే నూతన పోలీస్ స్టేషన్ ను ఎన్నో హంగులతో ప్రారంభించారు. నేటికీ వివిధ రకాలుగా పోలీస్ స్టేషన్ ను అభివృద్ధి చేయిస్తున్నారు. ఇదిలా ఉండగా భద్రాచలం పట్టణంలో రెండు హత్యలు జరగగా... హత్య చేయడంలో పాలుపంచుకున్న నిందితులను చాకచక్యంగా సకాలంలో పట్టుకొని కోర్టు ముందు హాజరు పరిచి కఠిన శిక్ష పడేందుకు కృషి చేశారు. ఖాళీ ప్రదేశాల్లో సిట్టింగ్ లు వేసే మందుబాబులపై కొరడా జులిపించారు. ప్రధాన కేంద్రాల వద్ద బెల్టు షాపుల దందాపై కన్నెర్ర చేశారు. రాత్రి 11 గంటల తరువాత సమయం తరువాత రోడ్ల వెంబడి కానీ, కాలనీలలో గుమ్మి కూడి కాని ఎవరైనా కనిపిస్తే ఆపి ఆరా తీస్తున్నారు. పొంతన లేని సమాధానం తో అనుమానం వచ్చేలా ప్రవర్తిస్తే తగిన శిక్ష వేస్తున్నారు. బ్లూ కోర్టు వ్యవస్థను పెంచారు.

ఇటీవల జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేశారు. భద్రాచలం పట్టణంలోని అన్ని కాలనీలలో వేదికలు ఏర్పాటు చేసి వివిధ కళాకారుల చేత అవగాహన కల్పిస్తూ మత్తు పదార్థాలకు యువత అలవాటు పడితే ఎటువంటి పరిస్థితులకు దారితీస్తాయో వివరించారు. వివిధ పాఠశాల,కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి గంజాయి కి వ్యతిరేకంగా నినాదాలతో ఉన్న ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలు చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా పట్టణ ప్రజల నుంచి ఎంతో సానుకూలత లభించింది. అదేవిధంగా కాటన్ సెర్చ్ పేరుతో తెల్లవారుజామున సిఆర్పిఎఫ్ బెటాలియన్ ను సమన్వయం చేసుకొని కాలనీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో గతంలో పలు కేసులలో ఉండి తప్పించుకొని తిరుగుతున్న ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.

### - ప్రలోభాలకు లొంగని వ్యక్తిత్వం

విధుల్లో ఉన్నప్పుడు ముక్కు సూటి తనంతో ప్రవర్తించే సిఐ నాగరాజు తన వద్దకు ఎవరైనా సహాయం కోరి వస్తే వారితో చాలా అనుకువగా, మర్యాదపూర్వకంగా మెదులుతుంటారు. భద్రాచలం మొత్తం జనాభా లో నేరస్తులు, అల్లరి మూకలు తిప్పి కొడితే 50 నుంచి 70 లోపు మాత్రమే ఉంటారని అంతమాత్రాన అందరినీ ఒకే పక్షంలో చూడకూడదు అంటూ తన కిందిస్థాయి సిబ్బందికి తరచూ చెబుతుండడం విశేషం. ఆయన మంచితనాన్ని తప్పుగా అర్థం చేసుకున్న మరి కొంతమంది సిఐ నాగరాజు ద్వారా ఏమైనా చేయవచ్చు అనే ఉద్దేశంతో ఏదో చేద్దామని ఊహించుకుంటారు. కానీ అటువంటి వాటిని సీఐ ముందు గానే గ్రహించి చాలా చాకచక్యంగా వారిని పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కకుండా చేస్తుంటారు. ఇటీవల అక్రమ ఇసుక రవాణా పై సీఐ నాగరాజు మోపిన ఉక్కుపాదం భద్రాచలం పట్టణ వాసులకు విధితమే. ఈ విషయంలో ఒక ప్రజా ప్రతినిధిని, అధికార పార్టీ నాయకులను సైతం లెక్కచేయకుండా తన పని తాను చేసుకొని పోవడం పట్ల సీఐ ప్రలోభాలకు లొంగని విషయం ఇట్టే అర్థమవుతుంది.

### - స్వేచ్ఛ, ప్రశాంతతను అనుభవిస్తున్న భద్రాద్రి, ప్రజానీకం

24 గంటలు బ్లూ కోర్ట్ పోలీసులు, పెట్రోలింగ్ వాహనాలు పట్టణ వ్యాప్తంగా విస్తృతంగా తిరగడంతో ప్రజలు తమ భద్రత పట్ల సంతృప్తి



వ్యక్తపరుస్తున్నారు. నేరుగా పట్టణ సీఐ కు ఏ సమయంలో ఎవరైనా సరే ఫోన్ చేస్తే స్పందించడం, సకాలంలో సమస్య ఉన్నచోట పోలీసులు ప్రత్యక్షం కావడం పట్ల భద్రాచలం పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రాధాన్యమైన రోజులలో పోలీసులను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ రక్తదానాలు వంటివి నిర్వహించడం చేస్తున్నారు. అనుక్షణం ప్రజలతో మమేకమై వారికి అన్నివేళలా అండగా ఉంటున్న సిఐ నాగరాజు పై ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు. విధుల్లో చేరిన సంవత్సరంలోనే శాంతి భద్రతల విషయంలో ఆయన లేని భద్రాచలంను ఊహించుకోలేకపోతున్నామని భద్రాచలం ప్రజలు బహిరంగంగా చెప్పడం పట్ల అతిశయోక్తి కలుగుగాక మానదు.

## తమ్మినేనిని కలిసిన పొన్నెకంటి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో ఉన్న కొత్తగూడెం క్లబ్లో గురువారం నుండి నిర్వహించబడుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3 వ మహాసభలకు మాజీ పార్లమెంటు సభ్యులు,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తమ్మినేని వీరభద్రం విచ్చేసారు. ఈ సందర్భంగా సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు.



## సింగరేణికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలి

**- కార్పొరేట్ మెడికల్ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలి**
**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్**

కొత్తగూడెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:



సింగరేణికి రావలసిన రూ. 50 వేల కోట్లకు పైగా బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్పొరేట్ మెడికల్ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఏ బి కే ఎం ఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ డిమాండ్ చేసారు. కొత్తగూడెం ప్రాంతంలోని పద్మావతి ఖని వద్ద ధారావత్ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి సంస్థకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలు అయిన టీఎస్‌జెన్కో, టీఎస్ ట్రాన్స్కో కు నిరంతరం బొగ్గు, విద్యుత్ సరఫరా చేస్తున్నప్పటికీ, సంబంధిత సంస్థలు చెల్లింపులను చేయకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు. ప్రస్తుతం టీఎస్‌జెన్కో వద్ద బొగ్గు సరాపర బకాయిలు సుమారు రూ. 20,000 కోట్లు, టీఎస్‌ట్రాన్స్కో (టీఎస్పీసీసీ) వద్ద విద్యుత్ సరఫరా బకాయిలు సుమారు రూ. 30,000 కోట్లు బకాయిలు పేరుకుపోయి, మొత్తం బకాయిలు రూ. 50,000 కోట్లకు పైగా చేరుకున్నాయని పేర్కొన్నారు. ఈ భారీ బకాయిల కారణంగా సింగరేణి పై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని, ఉద్యోగుల జీతాలు, భద్రత పరికరాలు, పన్నులు, కాంట్రాక్ట్ ఖర్చులు, సరఫరాదారుల చెల్లింపులు మరియు విస్తరణ కార్యక్రమాలకు అవసరమైన పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు. అలాగే, కార్పొరేట్ మెడికల్ బోర్డు నిలుపుదలపై కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, యాజమాన్యం తక్షణమే కార్పొరేట్ మెడికల్ బోర్డును పునరుద్ధరించి సేవలను పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ గేట్ మీటింగ్‌లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘం డిమాండ్లకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్, లట్టి జగన్మోహన్, జి. వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, మొగిలిపాక రవి, జి. గోపికృష్ణ, బి. రాజేష్, రంజిత్, ఆత్రేయ, ఎం. సుధాకర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దుతాయి

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** పుస్తకాలు మనిషిని



మహోన్నతునిగా తీర్చిదిద్దుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. పుస్తక దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుస్తకాలు మనిషి జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. పఠనం ద్వారా జ్ఞానం పెరుగుతుందని, సమాజంలో అవగాహన, చైతన్యం కలుగుతాయని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత రోజుకు కనీసం ఒక గంట అయినా పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. డిజిటల్ యుగంలోనూ పుస్తకాల ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని, గ్రంథాలయాలు జ్ఞానానికి ఆలయాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పాఠకులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని వీరబాబు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పఠన సంస్కృతి పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. గ్రంథాలయంలో చదివి ఎక్సైజ్ శాఖలో ఉద్యోగం సాధించిన పి ఉపేందర్రావు గ్రంథాలయానికి రూ.5000 విలువగల కూలర్ అందించడంతో చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి. మణి మృదుల, విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# యశోదలో గొంతు క్యాన్సర్‌కు అరుదైన చికిత్స

ఖమ్మం వైద్య విభాగం, ఏప్రిల్ 23(ప్రభాతవార్త): హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో గొంతు క్యాన్సర్ అడ్వాన్స్ టెక్నాలజీ పరికరంతో అరుదైనా శస్త్ర చికిత్స విజయవంతం నిర్వహించి అంకాలజీ చికిత్సలో భారతదేశం లోనే ముందడుగు వేసినట్లు సూచించిదని డాక్టర్ కరుమంచి ప్రదీప్ అన్నారు. గురువారం స్థానిక యశోద కాన్సెల్టింగ్ సెంటర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఖమ్మం ప్రాంతం చెందిన 86 సంవత్సరాల వృద్ధురాలు శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది పడుతూ గొంతు నొప్పితో బాధపడుతూ హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం యం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి రేడియేషన్ థెరపీలో సరికొత్తదైన పరికరం తో అరుదైన శాస్త్ర చికిత్స అందించామని తెలిపారు.ఆమె గొంతులో ఒక పెద్ద కణితి శ్వాస మార్గానికి అడ్డుగా ఉన్నట్లు గుర్తించారు.ఆమెకు అత్యవసరంగా ట్రాకియోస్టమీ ( శ్వాసనాళికను తెరవడం) చేశారు.తదుపరి పరీక్షల్లో హైపోఫారింజియల్ క్యాన్సర్ స్వరపేటికకు (లారింక్స్) వ్యాపించి,అడ్డంకిని కలిగిస్తున్నట్లు తేలింది.అంతటి వృద్ధాప్యం బలహీనమైన ఆరోగ్య పరిస్థితిలో,ఉపశమన చికిత్స మాత్రమే చేయగలమని,నయం చేయడం కష్టమని భావించారు.సాధారణ పద్ధతిలో చికిత్స చేయడం సవాలుతో కూడుకున్నది.మొదట ఆమెను ఐసియులో స్థిరీకరించి,క్యాన్సర్ను నిర్ధారించడానికి పి ఈ టి సి టి (పి ఇ టి సి టి ) స్కాన్ బయాప్సీతో నెమ్మదిగా పరీక్షించారు.ఆమె వయస్సు ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, రేడియేషన్ థెరపీ ఒక్కటే మార్గం కావడంతో తరువాత దాని



కొంచెం సైడ్ కి తరలించారు.ఆమెకు కొద్ది రోజుల్లోనే హైపోఫ్రాక్షనేటెడ్ రేడియోథెరపీతో చికిత్స అందించారు.ఆమె క్రమంగా తీవ్ర అనారోగ్యం నుండి కోలుకుని మళ్లీ నడవడం ప్రారంభించారు.చికిత్స పూర్తయిన 3 నెలల తర్వాత చేసిన ఫాల్ అప్లో ఆమె క్యాన్సర్ నుండి పూర్తిగా విముక్తి పొందారని అన్నారు.మెదడు కణితులు , ప్రోస్టేట్,ఊపిరితిత్తులు,కాలేయం క్యాన్సర్ల వంటి వాటికి 5 రోజుల్లో క్యాన్సర్ చికిత్స.ఆసుపత్రి సందర్శనలను తగ్గించడం రోగి ఒత్తిడిని తగ్గించడం.దుష్ప్రభావాలు లేవు అన్ని వయసుల వారికి సురక్షితం , 90 ఏళ్ల వయస్సు గల రోగులకు కూడా సురక్షితంగా చికిత్స చేయవచ్చునని అన్నారు.ఏం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి తో ప్రపంచ క్యాన్సర్ సంరక్షణలో భారతదేశం లోనే యశోద ముందడుగు వేసిందిని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ ఇలాపురం.శ్రీధర్ రావు,బాల కృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

ఖమ్మం అర్బన్,ఏప్రిల్(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లి ఖర్చుల నిమిత్తం అందించే కళ్యాణ లక్ష్మి చెక్కుల కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు అందజేశారు. గురువారం స్థానిక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం కళ్యాణ లక్ష్మి చెక్కులు కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, టౌన్, డివిజన్ నాయకులు కలసి 58వ డివిజన్లో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ షేక్ అన్వార్ 58వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కుంచెపు కుమార్, కొరివి నరేంద్ర కన్న, మోదుగు యోబు,



## ఖమ్మంలో కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళ

### - ఆదర్శ రైతు లక్ష్మణ్ నాయక్ ముందడుగు

ఖమ్మం గాంధీ చౌక్ ఏప్రిల్ 23, ప్రభాతవార్త: ప్రకృతి విధానాలతో పండించిన మామిడితో వినియోగదారుల విశ్వాసం గెలుచుకుంటున్నారు గోవింద్రాల రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్న అనేక మామిడి పండ్లపై కార్బైడ్ వంటి రసాయనాల వాడకం గురించి వినియోగదారుల్లో అనుమానాలు పెరుగుతున్న నేపథ్యంలో, కార్బైడ్ రహిత మామిడి పండ్లకు డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ వినియోగదారులకు నమ్మకమైన కార్బైడ్ రహిత మామిడి పండ్లను అందుబాటులోకి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మేళాలో ఆయన ప్రకృతి విధానాలతో పండించిన తాజా మామిడి పండ్లను విక్రయిస్తూ ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. గత అనేక సంవత్సరాలుగా ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

### - ప్రకృతి విధానాలపై దృష్టి..

బానోతు లక్ష్మణ్ నాయక్ తన తోటల్లో ఎలాంటి హానికర రసాయనాలను ఉపయోగించకుండా, సంపూర్ణంగా సహజ పద్ధతుల్లో మామిడి పండ్లను పెంచుతున్నారు. పండ్ల పక్వానికి కూడా కార్బైడ్ వంటి రసాయనాలను ఉపయోగించకుండా, సహజంగా పండేలా చూసుకుంటున్నారు. ఈ విధానం వల్ల పండ్ల రుచి, పోషక విలువలు




కాపాడబడటమే కాకుండా, వినియోగదారుల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతోంది. వినియోగదారుల విశ్వాసం పెరుగుతోంది ప్రస్తుతం ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో, కార్బైడ్ రహిత మామిడి పండ్లకు వినియోగదారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. లక్ష్మణ్ నాయక్ విక్రయిస్తున్న అన్ని రకాల మామిడి పండ్లకు మంచి డిమాండ్ ఏర్పడింది. కుటుంబాలతో వచ్చి పండ్లు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు, రుచి , నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వినియోగదారులు మార్కెట్‌లో లభించే పండ్లపై నమ్మకం తగ్గింది. కానీ ఇక్కడ లభిస్తున్న పండ్లు సహజంగా పండించినవని తెలుసుకుని గత అనేక సంవత్సరాలుగా కొనుగోలు చేస్తున్నారు. రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న లక్ష్మణ్ నాయక్ సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ, నూతన ఆలోచనలతో ముందుకు సాగుతున్న లక్ష్మణ్ నాయక్, ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలవడం విశేషం. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, పలు శాఖలకు చెందిన అధికారులు ఆదర్శ రైతు లక్ష్మణ్ నాయక్ చేపట్టిన వ్యవసాయ నూతన పద్ధతులపై ప్రశంసించటం విశేషం.

# శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్‌లో "త్రివేణి" విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 23, ప్రభాతవార్త: ఖమ్మం పట్టణంలోని త్రివేణి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినీ విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ ఆర్ ఎఫ్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో పలు ర్యాంకులను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.ర్యాంకు సాధించిన వారిలో పదవ తరగతికి చెందిన దేవి వెంకట సాయి, 9వ తరగతి చెందిన అఖిల్, ఎనిమిదవ తరగతికి చెందిన లావణ్య శ్రీ, ఏడవ తరగతికి చెందిన కృష్ణ తేజ, ఐదో తరగతి చెందిన నందన్ మూడో తరగతి



చెందిన కనిష్క, షోహిత లను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తదితరులు అభినందించారు.




## శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

### - జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి

ఖమ్మం ఏప్రిల్ 23, ప్రభాతవార్త:



శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి పేర్కొన్నారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్ , ఎన్. బాలకృష్ణ , బి. విజయ్ కుమార్ , అనిశెట్టి లక్ష్మీనారాయణ , టి. రంగనాథ స్వామిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి మాట్లాడుతూ.. శ్రీ భగీరథ మహర్షి విశిష్టతను కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్.

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త: టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె నేపథ్యంలో నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఆర్టీసీ నూతన బస్టాండ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. స్థానిక పరిస్థితులపై ఆర్టీసీ అధికారులతో



మాట్లాడారు. బందోబస్త్ లో వున్న పోలీస్, అధికారులు సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్టీసీ జేఏసీ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పూర్తిస్థాయిలో పోలీస్ రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజా రవాణా వ్యవస్థకు (బస్సులు) ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం, ఆటంకాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి ని ఆదేశించారు.

## చర్చి కాంపౌండ్ వంతెనపై ట్రాఫిక్ ఆంక్షలు: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.నగరంలో గల చర్చి కాంపౌండ్ వంతెన మరమ్మత్తుల నేపథ్యంలో వన్ వే లో రాకపోకలు కొనసాగుతాయని, కాబట్టి ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. అదేవిధంగా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఎన్టీఆర్ సర్కిల్ లో గల ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లో మిసహా మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వాహనాల రద్దీ తక్కువ వుండే ప్రాంతాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. సిగ్నల్ పాయింట్ల వద్ద యధావిధిగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

# అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

- విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట
- ప్రతి విద్యార్థి ఉన్నతి కోసం సకల సదుపాయాలు
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:



అన్ని రకాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని, విద్య, వైద్యంతో పాటు గ్రామీణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, అక్కడే మణుగూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ గురుకుల (బాలికల )పాఠశాల అండ్ జూనియర్ కళాశాల లో నూతనంగా రూ2.70 కోట్ల వ్యయంతో నిర్మించిన డార్మెటరీ హాల్‌ను ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.ప్రతి రోజూ అందించే ఆహారం విషయమై స్పష్టమైన ప్రణాళికతో హాస్టళ్లలో సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. విద్య పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు అనేక నిదర్శనాలు ఉన్నాయని అన్నారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.65 కోట్ల వ్యయంతో ఏ టీ సి కేంద్రాల ద్వారా వివిధ నైపుణ్యాలపై శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎలక్ట్రిషియన్, మెకానిక్ వంటి రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్నామని అన్నారు.



ఈ ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుపై పూర్తి విశ్వాసంతో ఉందని, వారు తమ కాళ్ల మీద నిలబడి దేశాన్ని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగగలరని నమ్ముతున్నామని అన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరికీ చదువు ఆగిపోకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు.ప్రభుత్వం మీ కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో శాతం వంద ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ తరఫున హృదయపూర్వకంగా అభినందించారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించనుంది అన్నారు.పినపాక నియోజకవర్గంలో కూడా ఈ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయన్నారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు గిరిజన అభివృద్ధి కోసం అదనంగా 1000 ఇళ్లు మంజూరు చేసి, నియోజకవర్గంలోని 380 గ్రామాలకు సుమారు 4500 ఇళ్లు వచ్చినట్లు తెలిపారు,పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని అన్నారు. అనంతరం భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డైట్ ఛార్జీలు పెంచి పోషకాహారం అందిస్తున్నదన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సకల సౌకర్యాలుకల్పించబడుతున్నాయని, ఈ అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సర్పంచ్ పూనెం రమేష్,పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# ఏజెన్సీ పంచాయితీలో పర్యటించిన ఎంపిడిఓ

- ఉపాధి కూలీలకు ఎండల పట్ల అవగాహన
- పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం
- ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 23:



వేసవి కాలం నేపథ్యంలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు చెరుగుతున్న నేపథ్యంలో, పనులకు వెళ్లే ఉపాధి హామీ కూలీలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో ముత్యాలరావు సూచించారు. గురువారం అశ్వాపురం మండలం ఎలకలగూడెం గ్రామపంచాయతీలో ఎంపీడీవో, సర్పంచ్ కలేటి నాగమణి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలు మధ్యాహ్న సమయాల్లో పనులకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండటానికి తగినంత నీరు తాగాలని, పని ప్రదేశాల్లో ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తూ, కూలీలకు వాటిని పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించి, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక దృష్టిఅనంతరం ఎలకలగూడెం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి ఎంపీడీవో ముత్యాలరావు,సర్పంచ్ కలేటి నాగమణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులు ఇంటి వద్ద ఎలా ఉండాలి, ఎండల బారి నుంచి పిల్లలను ఎలా కాపాడుకోవాలి, సెలవుల్లో చదువును కొనసాగించేలా తల్లిదండ్రులు ఎలాంటి చొరవ తీసుకోవాలి వంటి అంశాలపై వారు అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యం, భద్రత పట్ల తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కళ్యాణ మండపంకు భూమి పూజ శుభ పరిణామం

- మణుగూరులో రెడ్డీస్ కళ్యాణ మండపం శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- నిర్మాణ పనులకు సంపూర్ణ సహకారం అందిస్తా: పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:



మణుగూరులో రెడ్డీస్ కళ్యాణ మండపం నిర్మాణం కు భూమి పూజ చేసుకోవడం శుభ పరిణామం అని, రెడ్డి అంటే భరోసా ఇచ్చే వారు అని, అందరూ కలిసి అద్భుతంగా కళ్యాణ మండపాన్ని పూర్తి చేద్దామని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం తోగ్గూ డెం గ్రామంలోని రైల్వే స్టేషన్ సమీపంలో మణుగూరు రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించనున్న రెడ్డీస్ కళ్యాణ మండపంకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధి దిశగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని, కళ్యాణ మండపం ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు మంచి వేదిక లభిస్తుందని అన్నారు. సమాఖ్య సభ్యులను అభినందిస్తూ, భవనం నిర్మాణం నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఎందుకు తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందజేస్తానని అన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మణుగూరు ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సమాజ ఐక్యతకు, సామూహిక కార్యక్రమాలకు ఈ కళ్యాణ మండపం ఒక కేంద్రంగా నిలుస్తుందని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సదుపాయాలతో నిర్మించాలని ఆకాంక్షి ంచారు. రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య చేపట్టిన ఈ శుభకార్యాన్ని అభినందిస్తూ, నిర్మాణ పనులకు తన సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న , తోగ్గూడెం సర్పంచ్ మడకం కృష్ణ, మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ముల్లంగి శివారెడ్డి, గుర్రం వెంకట్ రెడ్డి, సమాఖ్య ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీ ఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

- మణుగూరు ఆర్టీసీ డిపో వద్ద కార్మిక జేఏసీ నిరసన ఆందోళన

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీ ఆర్ ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ గురువారం మణుగూరు ఆర్టీసీ డిపో ఎదుట జేఏసీ కార్మికులు చేస్తున్న ఆందోళనలో పాల్గొని మద్దతు ప్రకటించి, నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలని ,ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ నెరవేర్చాలని,ఆర్టీసీ రంగా సంస్థను కార్మికులను ప్రభుత్వం లోవిలీనం చేస్తామన్న హామీ అమలు చేయాలని అన్నారు.ఆర్టీసీ కార్మికులకు పని భద్రత కల్పించాలని, ఆర్టీసీ కార్మికుల రెండు సవరణ ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయాలని అనేక డిమాండ్ సాధన కోసం ఆర్టీ సీ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఈ ఆందోళన న్యాయబద్ధమైనదని,కావున వెంటనే పరిష్కారం కోసం కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారుమణుగూరు ఆర్టీసీ డిపో వద్ద జేఏసీ నిరసన ఆందోళ నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ , రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ మణుగూరు ఆర్టీసీ



డిపో ఎదుట కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమీక్షా సౌగంధికాలు పుస్తకం ఆవిష్కరణ

**అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త):**

స్థానిక సిఆర్‌పి, సాహితీమిత్ర సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సంపాదకత్వంలో వెలువడిన సమీక్షా సౌగంధికాలు పుస్తకాన్ని హైస్కూల్



హెచ్ఎం పరుచూరి హరిత గురువారం ఆవిష్కరించారు. ఈ పుస్తకంలోని సమీక్షలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు వ్రాసారు. పాఠశాలలో జరిగిన ఆవిష్కరణ సభలో హరిత మాట్లాడుతూ విద్యార్థుల చేత సమీక్షలు వ్రాయించడమే కాకుండా వాటన్నిటిని పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. పాఠశాల గ్రంథాలయంలో విద్యార్థులు చదివిన పుస్తకాలను సమీక్షి ంచడం అనేది విద్యార్థులలో దాగిన ప్రత్యేక మైన కళ అని ఈ కళను పెంపొందించుటలో గ్రంథాలయ ఇంచార్జి ,తెలుగు ఉపాధ్యాయులు పుల్లారావు, దుర్గయ్య, రమాదేవి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక సంపాదకులు ప్రభాకరాచార్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లాడ ఎంపిఓగా జీవీఎస్ నారాయణ

### మండల పరిషత్ ప్రక్షాళన షురూ

**తల్లాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

తల్లాడ మండల పరిషత్ కార్యాలయం ప్రక్షాళన దిశగా కొనసాగుతోంది. తల్లాడ ఎంపిఓగా జీవీఎస్ నారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. డిప్టేషన్‌లో ఉన్న ఏనుగు సురేష్‌బాబును డిప్టేషన్ రద్దు చేసి కల్లూరుకు బదిలీ చేశారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలతో ఇద్దరు కార్యదర్శులను మండల స్థాయిలోనే బదిలీలు చేసి ఓ కార్యదర్శిని ఎర్రుపాలెం మండలంకు బదిలీ చేశారు. ఇటీవల జరుగుతున్న సంఘటనల్లో అమాయకులను బదిలీ చేశారు తప్పా సూత్రధారులు, పాత్రధారులను మాత్రం మండల పరిషత్‌కే పరిమితం చేయడంపై



పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు ఎంపిఓగా బాధ్యతలు స్వీకరించి జివిఎస్ నారాయణ ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజును కలిసి పంచాయితీ కార్యదర్శులతో కొద్ది సేపు మాట్లాడారు. ఇటీవల పంచాయితీ కార్యదర్శుల బదిలీల్లో భాగంగా పక్క మండలాలకు చెందిన కొందరు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వహిస్తున్నారనే విమర్శలు వస్తున్న నేపధ్యంలో వారిపై పర్యవేక్షణ కొరవడగా నూతన ఎంపిఓ అలాంటి కార్యదర్శులపై ఎలాంటి పర్యవేక్షణ చేస్తారో వేచి చూడాల్సిందే.

## తల్లాడలో బడి బాట

**తల్లాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెలాఖరు నాటికి తల్లాడ హెచ్ఎం జాబిశెట్టి ప్రసాదరావు పదవీ విరమణ నేపథ్యంలో గురువారం పాఠశాల పని దినానికి చివరి రోజు కావడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ ప్రధాన రోడ్లపై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ కాగితాలు చల్లుకుంటూ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాదరావు, ఉంగరాల వెంకటేశ్వర్లు, దగ్గుల కమలాకర్‌రెడ్డి, వినయ్, పలువురు మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యవసాయ విద్యార్థులు యాంత్రీకరణ క్షేత్ర పరిశీలన

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త):**

వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్ ఆధ్వర్యంలో గురువారం కళాశాలలోని విద్యార్థులు జాతీయ సేవ పథకం



ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ క్షేత్ర పరిశీలన చేసారు. ఈ పరిశీలనలో భాగంగా దమ్మపేట మండలంలోని జమేదార్ బంజర గ్రామంలోని మద్దినేని వెంకట్ ఆయిల్ పామ్‌ను సందర్శించారు. ఈ క్రమంలో తోటల్లో వాడే యంత్రాలను చూసి వ్యవసాయ ఆధునీకరణ, యాంత్రీకరణ గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ మట్టలను నుర్పిడి చేసే యంత్రాన్ని, గెలలు కోసే యంత్రాన్ని, గెలలు లోడ్ చేసేందుకు ఉపయోగించే యంత్రం గురించి తెలుసుకున్నారు. ఈ పరిశీలనకు డాక్టర్ నాగాంజలి, డాక్టర్ జంబమ్మ, డాక్టర్ శిరీష, డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్ కృష్ణ తేజ, స్రవంతి తదితరులు హాజరయ్యారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త):**

అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే



మెచ్చా నాగేశ్వరరావు గురువారం మండలంలో పర్యటించారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో శ్రీ కోదండరామ, శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామివార్ల దేవాలయంలో జరిగిన ధ్వజస్తంభ, విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమంలో మెచ్చా పాల్గొని పూజలు చేశారు. అనంతరం గుమ్మడవల్లి గ్రామంలో మేకా వెంకటముత్యం కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వరుడుని మెచ్చా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరి వెంకన్నబాబు, మోహన్‌రెడ్డి, చందా లక్ష్మి నర్సయ్య, కుమారస్వామి దితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట హైస్కూల్ లో తల్లిదండ్రుల సమావేశం

**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త):**

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత అధ్యక్షతన గురువారం నిర్వహించారు. పాఠశాల చివరి పనిదినం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై పాఠశాలలో ఈ విద్యాసంవత్సరంలో జరిగిన వివిధ కార్యక్రమాలను గురించి పాఠశాల మౌలిక వసతుల గురించి వివరించారు. దాతల సహకారంతో సమకూర్చిన వసతులు గురించి వివరించారు. వేసవిలో పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాల్సిన ఆవశ్యకతల గురించి, తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. విద్యార్థులు సాధించిన ఫలితాలతో కూడిన ప్రగతి నివేదికలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలు బట్టబయలు

### మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు

**దమ్మపేట రూరల్ ఏప్రిల్ 23 (ప్రభాతవార్త :**

కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీ కుట్రలు బట్టబయలయ్యాయని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హైకోర్టు తీర్పుపై సంతోషం వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నిజాయితీకి తెలంగాణ



రైతుల నమ్మకానికి ప్రాజెక్టు కోసం కష్టపడ్డ ఇంజనీర్ల శ్రమకు దక్కిన గౌరవం అని ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బురద జల్లుతున్నారన్నారు. తెలంగాణకు కల్పతరువైన కాళేశ్వరం ప్రాజెక్టును రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంచినందుకు రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. రాజ్యాంగం, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోదు అన్నారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్ ను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. మా పూర్తి మద్దతు ఆర్టీసీ కార్మికులకు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం కెసిఆర్ దంపతులు పెళ్లిరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ రమేష్, పార్కల గండి సర్పంచ్ కొమరం సుశీల, దారా యుగంధర్, గాజుబోయిన ఏసుబాబు, అబ్దుల్ జిన్నా, బుడే, యార్లగడ్డ శ్రీను, వార్డు మెంబర్లు దారా రాము,గోళ్ల భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు పాల్గొన్నారు.

## నాగలక్ష్మి కి గ్రామస్తుల సత్కారం

**దమ్మపేట రూరల్ ఏప్రిల్ 23 (ప్రభాతవార్త :**

ఇంటర్మీడియట్ పరీక్షలలో 990 మార్కులతో సత్తుపల్లి టౌన్ ఫస్ట్



సాధించిన నాగలక్ష్మి ని గ్రామస్తులు, ఎంఈఓ జగపతి చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాచారం జడ్.పి.హెచ్.ఎస్ పూర్వ విద్యార్థిని దేరంగుల నాగలక్ష్మి ఇంటర్మీడియట్ సత్తుపల్లి టౌన్ ప్రథమ స్థానం సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ రమాదేవి, ఉప సర్పంచ్ శ్యామల, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కె. నిర్మల, ఎంఈఓ జగపతి చేతుల మీదుగా రూ :10,000/నగదును అందజేశారు. నాగలక్ష్మి కి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయం

వైరా, ఏప్రిల్.23(,ప్రభత వార్త:)

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని జిల్లా ఎకడమిక్ మానిటరింగ్ అధికారి ప్రభాకర్ రెడ్డి, మధిర ఎ.ఎం.సి చైర్మన్ బండారు నరసింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి ,



శ్రీనిధి స్కూల్ అధినేత సర్పంచ్ బి అంజన బాబు అన్నారు. బుధవారం టివిఎం పాఠశాలలో శ్రీకృష్ణ సూర్య ట్రస్ట్ వ్యవస్థాపకులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మధిర, ఎర్రుపాలెం వైరా మండలాల్లో 35 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వైరా మండలానికి చెందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను బండారు సరిత , ధనలక్ష్మి ్మ , బి .రామ్ , దయాకర్ , జి .అనిత అమరం లను ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయలకు మాత్రమే ఉన్నదన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను సన్మానం ఎంతో గొప్ప విషయం అన్నారు. జిల్లా విద్యాశాఖ తరఫున ఈ కార్యక్రమం చేపట్టిన శ్రీనివాసరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మధిర ఎంఈఓ మురళీమోహన్ ఎస్టిఎఫ్ జిల్లా నాయకులు కోటారెడ్డి, పెనుగొండ ఉపేంద్ర రావు పిఆర్ టియు మండల మండల బాధ్యులు వెలిశెట్టి నరసింహారావు, గోవర్ధన్ రెడ్డి, వీరయ్య శ్రీహరి, నాగేశ్వరావు పాల్గొన్నారు.

# ప్రయాణికుల వేసవి దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన ముచ్చర్ల సర్పంచ్

కామేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రయాణికుల వేసవి దాహార్తిని తీర్చడానికిచలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్జాటోత్ జాయ్ లూసీ గురువారం తెలిపా రు.బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను




ప్ర య ాణి క ు ల ు , పాద చార ు ల ు సద్వినియోగం చేసుకోవాలని చలి వేంద్రం ను ప్రారంభించిన అనంతరం ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొ న్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి అధ్యయన ఉత్సవాలు.

## శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం..బ్రహ్మోత్సవములు

ఏన్కూ రు,ఏప్రిల్ 23, ప్రభాత వార్త :

ఖమ్మం జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం ఏన్కూరు మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామంలోని శ్రీ మదభిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు దుష్ట శిక్షణా.. శిష్ట రక్షణ చేసే శ్రీ మన్నారాయణ మూర్తి అవతారమైన శ్రీ లక్ష్మి ్మ నరసింహుడు భక్తజనుల కాపాడుటకై వేం చేసి యున్న శ్రీలక్ష్మి ్మ నరసింహస్వామివారి దేవస్థా నం నందు అధ్యయన ఉత్స వవ ములు. ్వ.శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి ్మ నరసింహ స్వామి వారి క ళ్యాణ మహోత్స వం.. బ్రహ్మోత్స వములు 26.04.2026 ఆదివారం నుండి..03.05.2026 ఆదివారం..వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అధికా రి సోమ రాజు వెంకట దుర్గా ప్రసాద్ తెలిపారు.అధ్యయన ఉత్స వాలు స్వస్తి శ్రీ పరా భవ నామ సంవత్స ర వైశాఖ శుద్ధ దశమి నుండి 26.04.2026 ఆది వారం నుండి శుద్ధ విదియ 28.04.2026 మంగళవారం వరకు..శ్రీ లక్ష్మీ ్మ నర సింహస్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు..29.04.2026 బుధవారం నుండి 03. 05.2026 ఆదివారం వరకు..మొత్తం ఎనిమిది రోజులు పాటు ఈ కార్య క్ర మాలు జరుగుతాయని..29వ తేదీ బుధవారం రోజున ఉదయం 5:00 గంట లకు సుప్రభాత సేవతో ప్రారంభించనునట్లు వెంకట దుర్గాప్రసాద్ తెలిపారు. సాయంత్రం 6:00 గంటల వరకు విశ్వకేశనారాధన..వాసుదేవ పుణ్యావాచ నం..రక్షాబంధనం..దీక్ష స్వీకరణం..అంకురార్పణ..యాగశాల ప్రవేశం..మం గళశాసనం అఖండ దీపారాధన..తీర్థ ప్రసాద గోష్టి నిర్వహిస్తామన్నారు.30 వతేదీ గురువారం రోజున శ్రీ లక్ష్మి ్మ నరసింహస్వామి వారి జయంతి సందర్భ ముగా 11కలశములతో అభిషేకం..మూల మంత్ర..మూర్తి మంత్ర హవనం.. గరుడాది వాసం..ధ్వజ రోహణం..అగ్ని ప్రతిష్ట హోమం..గరుడాది వాసం..ధ్వ జరోహణం..నివేదన. .సాయంత్రం..శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం..బేరీపూజ.. దే వ తా వ ్ శ్వ న ్ ం . . య ్ ా గ ్ శ ా ల ఆ ర ా ధ ్ న ్ ల ు . .హోమం..బలిహరణం..నివేదన..తీర్థ ప్రసాద గోష్టి..తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ యన తెలిపారు.01వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 6: 00 గంటల నుండి సాయంత్రం గం: 6:00 వరకు పారాయణలు..యాగశాల ఆరాధనలు..నిత్య హోమం పూర్ణా హుతి..బలిహరణం..నివేదన..విష్ణు సహస్రనామ స్తోత్ర పారా యణం..యాగశాల ఆరాధనలు..నిత్యహోమం..పూర్ణాహుతి..బలిహరణం.. సాయంత్రం 6:00 గంటలకు శ్రీలక్ష్మీ ్మ నరసింహస్వామి వారి ఎదుర్కోలు ఉత్స వం..రాత్రి గం: 9:18 నిమిషాలకు స్వాతి నక్షత్ర యుక్త దునుర లగ్న పుష్క రాంశమున శ్రీశ్రీశ్రీ లక్ష్మి ్మ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్స వం అంగ..రంగ వైభవంగా ప్రత్యేక కార్యక్రమాలతో జరపనున్నట్లు ఆయన తెలిపారు.0 2వ తేదీ శనివారం రోజున నిత్యహోమం..శ్రీమహాలక్ష్మి ్మ ఇష్టి(ధనప్రాప్తికై )పూ ర్ణాహుతి..బలిహరణం..మంగళ శాసనం.. మంత్రపుష్పం..నివేదన..తీర్థ ప్రసా ద వితరణ..సాయంత్రం 4:00 గంటలకు శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి తిరు వీధి సేవ ఊరేగింపు..విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం..సాయం కాల హోమం..తీర్థ ప్రసాద వితరణ..03వ తేదీ ఆదివారం రోజున ఉదయం యాగ శాల ఆరాధనలు..నిత్యహోమం..మహా పూర్ణాహుతి..చక్కర స్నానం..అభిషే కం..నివేదన..సాయంత్రం గం: 4:30 వేదపారా యణాలు..శ్రీ పుష్ప యాగం.. ద్వాదశారాధనలు..దేవత ఉద్వాసనము. .సప్తవరణములు. .ధ్వ జారోహణం పవళింపు సేవ..తీర్థప్రసాద వితరణ..గం 5:30 నిమిషాలకు యజ్ఞా చార్యు లు..అర్చక..పరిచారిక బృందమునకు సన్మానం.. యజమానులకు వేదాశీర్వ చనం..ఘనంగా నిర్వహించనునట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల ను నిర్విఘ్నంగా పూర్తి చేస్తామని ఆలయ ప్రధాన అధికారి వెంకట దుర్గ ప్రసా ద్ తెలిపారు.ఈ కార్యక్రమాలన్నింటినీ బీటుకూరి నాగ రాజాచార్యులు,బీటు కూరి వేణుగోపాల చార్యులు,ఆలయ సిబ్బంది,నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.





# శ్రీ కోదండ రామాలయం నూతన పున:నిర్మాణానికి దాతలు రూ.76,116 విరాళాలు.

ఏన్కూ రు, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :

మండల కేంద్రమైన ఏన్కూరులోని శ్రీ కోదండ రామాలయం నూతన పున:ని ర్మాణం కోసం..దాతలు ఏన్కూరు గ్రామానికి చెందిన అమరనేని సుధాకర్ రా వు..వెంకట కుమారి దంపతులు 51,116 రూపాయలు..అదే విధంగా నల్ల మోతు సావిత్రి..లేటు సత్యనారాయణ..20,000 వేల రూపాయలు..అదే విధంగా మిరియాల నరసింహారావు..నిర్మల



దంపతులు..రూ.5000 వేలు.. మొత్తం 76 వేల116 రూపాయలు ఇరువురు దంపతులు చేతుల మీదుగా శ్రీ కోదండ రామా లయం కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.దాతలు సొంత గ్రామంలో పుట్టి పెరిగిన గడ్డపై శ్రీ కోదండ రామాలయం నూతన పున : నిర్మాణం జరగడముతో శ్రీ సీతా రామచంద్రస్వామి దేవుడి మీద ఉన్న భక్తి..ప్రే మతో తమకు..తోచిన విధంగా విరాళాలను అందజేయడం జరిగిందని ఇరు వురు దంపతులు పేర్కొన్నారు.ఈ యొక్క కార్య క్రమంలో ఆలయ కమిటీ స భ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

# నామా శ్రీనివాసరావు చిత్ర పటానికి.. నివాళులర్పించిన రెవిన్యూ మంత్రి పొంగులేటి..

కొణిజర్ల ఏప్రిల్ 23ప్రభాత వార్త :

మండల పరిధిలో లాలాపురం గ్రామంలో ఇటీవల మరణించిన నామా శ్రీనివాసరావు..దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించిన రెవిన్యూ హౌసింగ్ సమాచార ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్.ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా. రాజశేఖర్. మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని. జైపాల్. రాయల. పుల్లయ్య. చింతనిప్పు. చలపతి రావు. గోరింట్ల. పిచ్చారావు జాలాది. రామకృష్ణ అయిలూరి. మోహనరెడ్డి ప్సానగులపాటి. రవి. చింతనిప్పు. ప్రసాద్ ,షేక్. కాశీం తేళ్లూరి. వీరయ్య,మోదుగు. వెంకటి పాల్గొన్నారు






# గోవింద్రాల బంజర ప్రాథమిక పాఠశాలకు ఉత్తమ అవార్డు

## హెచ్ఎం లింగా నాయక్, ఉపాధ్యాయుల ను అభినందించిన జిల్లా కలెక్టర్

కామేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గోవింద్రాల బంజర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఉత్తమ అ వార్డు లభించింది.జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన



ఈసీర్ కార్యక్రమం పై ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన విజయోత్స వ కార్యక్రమంలో మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలి చిన పాఠశాలల జాబితాలో గోవింద్రాల బంజర పాఠశాల నిలిచింది.దీంతో జిల్లా కలెక్టర్, మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్ చేతుల మీదుగా పురస్కారాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లింగా నాయక్ ను,పాఠశాల ఉపాధ్యాయులు డివి సత్యం,బి.వీరన్న, ఎన్.నాగేశ్వం రావు అందుకున్నారు.దీంతో గోవింద్రాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యం వారిని అభి నందించి ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్య మైన విద్య అందుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# సకాలంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తిచేసుకోవాలి

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్

కారేపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు పథకానికి సంబంధించి మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని జిల్లా దిశ కమిటీ సభ్యురాలు పోలంపల్లి గ్రామ సర్పంచ్ ధారావత్ హేమలత అన్నారు. పోలంపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు పూర్తిచేసిన లబ్ధిదారుల గృహాలను గురువారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సర్పంచు హేమలతను శాలువతో కప్పి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో కృషి చేస్తానన్నారు. సొంత ఇంటి కల నెరవేర్చటానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. బిల్లుల విడుదలలో ఎలాంటి జాప్యం జరగటం లేదని అన్నారు. లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీనివాస్ రెడ్డి వైరా ఎమ్మెల్యే ఎం రాందాస్ నాయక్ పోలం ధారావత్ హేమలత మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు సర్వన్ మాజీ సర్పంచ్ ధరావత్ బద్రునాయక్ వార్డు లావుడియా రమేష్, అజ్మీర సంపత్ కుమార్, లావణ్య లకావత్ రమేష్ వినాయక రాందాస్ పాల్గొన్నరు



# పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు తప్పనిసరి

### జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్

కూసుమంచి,ఏప్రిల్ 23(ప్రభాతవార్త ) :

!!పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్ తెలిపారు.కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో



గురువారం వైద్యాధికారి డాక్టర్ రచ్చా నీలకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలి కుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గాలి కుంటు వ్యాధి సోకితే ఉత్పాదక శక్తి,పునరుత్పత్తి సామర్థం తగ్గిపోతుందని తెలిపారు.ఈ వ్యాధి వస్తే చూడి పశువులకు అబార్షన్ అయ్యే అవకాశం ఉందని,పాడి పశువులు అధిక జ్వరంతో బాధపడుతూ,ఎద్దులు దుక్కి దున్నే సామర్థ్యాన్ని కోల్పోతాయన్నారు.ఈ వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను ముందుగానే నివారించి,పశు సంపదను కాపాడుకోవచ్చని తెలిపారు.అనంతరం సూపర్ నేపియర్ పశుగ్రాస క్షేత్రాన్ని ఆయన సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ హమీద్ పాషా, వెటర్నరీ అసిస్టెంట్ చింతల మల్సూరు,గోపాలమిత్రలు భాస్కర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,గోపి, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే కందాళ సహకారం

### సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ

కూసుమంచి ఏప్రిల్ 23 (ప్రభాతవార్త ):

ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు,ఆలయాల అభివృద్ధి, నిర్మాణంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సహకారం మరువలేనిదని కూసుమంచి మండల సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ అన్నారు.మండలంలోని లింగారాంతండా గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా



మహో;త్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందాళ సహకారంతో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని వడ్త్యా బాలకృష్ణ దంపతులు ముఖ్య అతిథిలుగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులు తండా వాసుల పై ఉండాలని,పశు సంపద,పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అభిలషించారు.మాజీ ఎమ్మెల్యే కందాళ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని ఆలయ కమిటీతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న పొంగులేటి

కూసుమంచి ఏప్రిల్ 23(ప్రభాతవార్త ):

కూసుమంచి మండలం లింగారాంతండా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి, ధ్వజస్తంభం,నవగ్రహాలు,జంట నాగులు,నాభిశీల,స్థిర విగ్రహ యంత్ర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంను కలిగించిందని తెలిపారు.తండా వాసులంతా భగవంతుని కృపతో ఐక్యంగా కలిసి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత,సర్పంచ్!! బానోత్ పుష్ప,రవి కుమార్,స్థానిక నాయకులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర వేడుకగా ప్రకటించడం పట్ల ఆర్యవైశ్యుల హర్షం

నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

ఆర్యవైశ్య కుల దేవత అయిన శ్రీవాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర వేడుకగా గుర్తిస్తూ ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని సంబంధిత జీవో ను జారీ చేయడం పజ్జిల్లా ఆర్య వైశ్య సంఘం మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు,



వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు దోసపాటి కల్పన, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్ లు హర్షం ప్రకటించారు. ఈ మేరకు గురువారం నేలకొండపల్లి నందు వారు విలేకరులతో మాట్లాడుతూ శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంత ోత్సవం ప్రతి సంవత్సరం వైశాఖ శుక్లపక్షం దశమి రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుటకు నిర్ణయించడం ఆనందదాయకమని వారు చెప్పారు. ఈ మేరకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస ొడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 26వ తారీకు సాయంత్రం నేలకొండపల్లి నందు ఘనంగా వాసవి మాత జయంతోత్సవంను నిర్వహిస్తామని వారు చెప్పారు. ఆర్యవైశ్య మహిళలతో ఘనంగా కుంకుమ పూజలు నిర్వహిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలోనేలకొండపల్లి వర్తక సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రనాగేశ్వ రరావు, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# ఎట్టకేలకు మేజర్ గ్రామ పంచాయతీ రెగ్యూలర్ కార్యదర్శి నియామకం

### బాధ్యతలు స్వీకరించిన పి.సంతోష్.

నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీకి రెగ్యూలర్ కార్యదర్శిని నియమించాలని స్థానిక మేజర్ పంచాయతీ పాలకవర్గం జరిపిన కృషి ఫలించింది. ఎట్టకేలకు రెగ్యూలర్ కార్యదర్శిని నియమించారు. ఖమ్మం రూరల్ మండలం లోని మంగళగూడెం పంచాయతీ కార్యదర్శి గా పని చేస్తున్న పి.సంతోష్ ను నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శిగా నియామకమైనారు. ఈ మేరకు గురువారం ఇక్కడి ఇక్కడి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పి.సంతోష్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన కార్యదర్శి శ్రీనివాస్ బదిలీ పై వెళ్లటంతో గువ్వలగూడెం పంచాయతీ కార్యదర్శి హరి కృష్ణ కు ఇక్కడి పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి గా బాధ్యతలు అప్పగించారు. రెండున్నర నెలల నుంచి ఇంచార్జీ పాలన సాగిస్తున్నారు. కాగా మేజర్ పంచాయతీ కి ఇంచార్జీ కార్యదర్శి వలన ఇబ్బందులువస్తున్నాయని పాలకవర్గ సభ్యులు ఇటీవల రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం ను అందించారు. ఈ మేరకు మంత్రి స్పందించి వెంటనే రెగ్యూలర్ కార్యదర్శి ని నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన ను పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. అడిగిన వెంటనే రెగ్యూలర్ కార్యదర్శి ని నియమించినందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి, సహకరించిన తుంబూరు దయాకర్ రెడ్డి, కొడాలి గోవిందరావు లకు పాలకవర్గ సభ్యు లు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా గంగమ్మ జాతర

నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

భైరవునిపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం గంగమ్మ తల్లి జాతర భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా జరిగింది. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే ఈ వేడుక ఈసారి మరింత కోలాహలంగా సాగింది. గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం కనిపించింది.యాదవ సోదరుల సాంప్రదాయ వేషధారఒంటిపై రంగురంగుల దుస్తులు, కాళ్లకు గజ్జల లాగులు ధరించి, చేతిలో కర్రలు పట్టి వారు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాల తీన్మార్ దరువులకు అనుగుణంగా గజ్జల సవ్వడి చేస్తూ వారు నృత్యం చేశారు. మహిళలు కొత్త బట్టలు ధరించి, బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలోని పశుసంపద అంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



యాదవ సంఘం ప్రతినిధులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతరతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.




# నేటి మహాధర్నాను విజయవంతం చేయండి

### మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు

నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24వ తేదీ ఉదయం 9 గంటలకు ఖమ్మం లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ



ఆధ్వర్యంలో జరుగునున్న మహాధర్నాను విజయవంతం చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు విలేకరులతో ఉన్న బ్రహ్మయ్య మాట్లాడుతూ అన్నదాతలకు అండగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పిలుపు మేరకు మహాధర్నాను జరపనున్నట్లు చెప్పారు .రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి, మొక్కజొన్న పంటలను ప్రభు త్వం తక్షణం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగం పట్ల ప్రభుత్వ నిరక్ష ్య వైఖరిని అవలంబిస్తుందని ఆయన విమర్శించారు. ఈ మహాధర్నాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ కార్యదర్శి యేన్నబోయిన శ్రీను, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు చావా సంగయ్యకు ఘనంగా నివాళులు

నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

మూటాపురం గ్రామంకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, శతాధిక వృద్ధుడు చావా సంగయ్య (104) మృతి చెందారు. గురువారం చావా సంగయ్య భౌతికకాయాన్ని బిజెపి జిల్లా నాయకులు, బిజెపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ సందర్శించి పూలమాల వేసి



ఘనంగా నివాళులు అర్పించారు. క్రమశిక్షణ, నిరాడంబరత కలిగిన చావా సంగయ్య అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన అన్నారు. అమరజీవి చావా సంగయ్య సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. మృతుడు చావా సంగయ్య భౌతిక కాయంను సందర్శించి నివాళులు అర్పించిన వారిలోమూటాపురం గ్రామ సర్పంచ్ ఏలూరు రామారావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులు బిక్కసాని రామ్మోహన్ , దేవవరపు నరసింహారావు, కట్టా అప్పారావు, బొల్లినేని వెంకటేశ్వర్లు, బెల్లం పుల్లయ్య, ఏలూరు రంగారావు, చావా కోటేశ్వరరావు, ఏలూరు కోటేశ్వరావు, చావా రమేష్, ఇంటూరి అశోక్, మందుల లక్ష ్మయ్య, బెల్లం కృష్ణమూర్తి, భాగం శ్రీనివాసరావు తదితరులు చావా సంగయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## లాల్య తండాలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

### ఎంఈఓ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేత

### ఎంఈఓ వెంకట్, ఉపాధ్యాయులను సన్మానించిన గ్రామస్తులు

కామేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం లాల్య తండా ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలో గురువారంప్రధానోపాధ్యాయులు బి.సీతారాం అధ్యక్ష తన విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహిం చిన సమావేశంలో మండల విద్యాధికారి జి.వెంకట్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసం గించారు.పాఠశాలలో భౌతిక వనరుల అ



భివృద్ధి, త్రాగునీటి వసతి, పాఠశాల పున ప్రారంభం లో విద్యార్థుల నమోదు కోసం ఉపాధ్యాయులతో పాటు విద్యా కమిటీ సభ్యులు, సర్పంచ్,ఉప సర్పంచ్, గ్రామ పెద్దల సహకారం ఉండాలని, ప్రైవేటుపాఠశాలలకు వెళ్లే విద్యార్థులను నిలుపు దల చేయాలని కోరారు.ప్రభుత్వం విద్యా ర్థులకు అందించే సౌకర్యాలు సద్వినియో గం చేసుకోవాలని అన్నారు.ఐదవ తరగ తి పూర్తి చేసిన విద్యార్థులకు బహుమతు లు ప్రధానం చేశారు.అదే విధంగా విద్యా ర్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంఈఓ జి.వెం కట్,పాఠశాల ఉపాధ్యాయులను శాలువా లతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ హాథిరామ్, పాఠ శాల ఏఎమ్‌సి చైర్మన్ కైలా, సిఆర్పి సూరి బాబు,ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, వార్డు సభ్యులు శ్రీరాములు, బావ్ సింగ్, అంగన్వాడి టీచర్ రాజ్యలక్ష్మి ్మ, ఆయా చి ట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు మంచి అవకాశం

### నేడు మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

కారేపల్లి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త

గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభ చూపే విధంగాసింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామంలో శుక్రవారం రెండు మండలాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమవుతున్నట్లు గవర్నమెంట్ నిర్వాహకులు ఎన్నారై గుడిపూడి తిరుమలరావు తెలిపారు. గేటు కారేపల్లి గ్రామంలో గురువారం మాట్లాడుతూ నేడు గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారని వారికి జిల్లాస్థాయిలో పాల్గొనేందుకు ఈ క్రికెట్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇటీవల కాలంలో జాతీయస్థాయి క్రీడల పోటీల్లో గ్రామీణ స్థాయి క్రీడాకారులు కీలకంగా మారారు అన్నారు. తన నాయనమ్మ గుడిపూడి వెంకట్ రావమ్మ జ్ఞాపకార్థం ఈ పోటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో విజయం సాధించిన టీం కు 25వేల రూపాయలు, ద్వితీయ స్థానం పొందిన జట్టుకు పదిహేను వేల రూపాయలు. తృతీయ స్థానం సాధించిన జట్టుకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. ఈ పోటీలకు సంబంధించి ప్రవేశ రుసుము 600 రూపాయలు విజయ్(9705291266) కమలాకర్8008 502443) సాయి(789399 0284),రమేష్ (7989797987) లను సంప్రదించాలని కోరారు.

## వేసవిలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### వడదెబ్బకు గురికాకుండా చూడాలిసర్పంచ్ రంజిత్

కారేపల్లి ఏప్రిల్ 23 ప్రభాత వార్త

తల్లిదండ్రులు వేసవికాలంలో తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని వడదెబ్బకు గురికాకుండా చూడాలని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గాదపాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని యుపిఎస్ పాఠశాల యందు హెచ్ఎం మల్లేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ శైలజ అధ్యక్షతన తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు బహుమతులు ఆట బొమ్మలు అందజేశారు. పాఠశాల నిధి నుండి విద్యార్థులకు ఆట బొమ్మలు అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూపాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలన్నారు.. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదం జరగకుండా ముం దస్తుగానే జాగ్రత్తలు పాటించడం మంచిదని సూచించారు.పిల్లలను బావుల్లో, అలాగే చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించ వద్దని అవసరమైతే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లాలన్నారు. ద్విచక్ర వాహనం నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వద్దన్నారు. మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు జోలికి వెళ్లకుండా చూడాలన్నారు .స్నేహితులతో కలసి దూరప్రాంతాలకు పంప వద్దని మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించ వద్దని ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే అవకాశం ఇవ్వాలన్నారు. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడాలన్నారు .

## ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విరమించుకోవాలి !

### యా మల గోపాలరావు సిపిఐ వైరా మండల కార్యదర్శి!

వైరా, ఏప్రిల్.23(,ప్రభత వార్త:)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేయటం వలన గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ కార్మికులు నిర్వాదిక సమ్మె చేస్తున్నారు .దానిని ప్రభుత్వం పరిగణములకు తీసుకొని వారి న్యాయమైన కోరికలను సత్వరమే నెరవేర్చాలని వైరా మండల సిపిఐ కార్యదర్శి యామాల గోపాలరావు పత్రికా ముఖంగా తెలియజేసినారు.సత్వరమే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించని ఎడల వైరా మండల సిపిఐ పార్టీ మరియు ఏఐటియుసి సంయుక్తంగా ఆర్టీసీ కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని పత్రిక ముఖంగా తెలియజేసినారు. అలాగే ఆర్టీసీ కార్మికుల వివిధ డిపోలలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా చూస్తూ ఇంతవరకు వారి సమస్యల పట్ల ఎలాంటి చర్చలు జరపకపోవడం కొన్ని సమస్యలే పరిష్కారం చేస్తామని మొండి వైఖరి వహించటం సరైనది కాదు అని అన్నారూ.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గారపాటి అశోక్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి మూటకొండ, కొండ రామకృష్ణ ,బండారుపల్లి ముత్తయ్య ఆళ్ళ సురేష్, దొబ్బల కృష్ణయ్య, షరతు, చింతపల్లి గోపాలరావు మూడు శ్రీనివాసరావు ,రాయి రవి , కోట నాగేశ్వరావు, కోట వెంకటేశ్వరరావు ,లక్ష ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చేది చలివేంద్రాలే.

### గార్ల ఒడ్డు సొసైటీ మాజీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు.

ఏన్కూరు, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :

వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని గార్లఒడ్డు మాజీ సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటే శ్వరరావు అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరు ప్రధాన సెంటర్లో నారాయ ణదాసునాగమణి జ్ఞాపకార్థం..ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శెట్టిపల్లి వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.చ లివేంద్రం ప్రారంభించిన తొలి రోజు మజ్జిగ పంపిణీ కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శెట్టిపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..బాటసారులు..ప్ర యాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అ భినందనీయమని ఆయన అన్నారు.ఎండలు రోజురోజుకు తీవ్రతరమవుతు న్న నేపథ్యంలో మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలి వేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.నీటి దానంతో ఎంతో పుణ్యం వస్తుందని ఆయన అన్నారు.ప్రస్తుతం ఎండలు అధికంగా ఉం డడంతో..ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయ డం మంచి నిర్ణయమని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ..సమాజ శ్రేయస్సులో భాగస్వాములు కావాలనిఆ యన సూచించారు.యువత ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో భాగ స్వాములు కావడం గొప్ప విషయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిరం వ్యవస్థాపకులు ఆవుల నరసయ్య,వ్యవసాయ మా ర్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు నాయక్, మేడా ధర్మారావు,అత్తు లూరి కోట చారి,రోశయ్య,ఆది నరసింహారావు,నారాయణ దాసు రాంబాబు, నరసింహారావు,కోటేశ్వరరావు,చందమామ నరసింహారావు,తదితరులు పా ల్గొన్నారు.



## ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్వరలో బాయ్స్ హాస్టల్ ప్రారం భం.

### కాలేజీ ప్రచార కరపత్రాలు ఆవిష్కరణ .జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి.రవి బాబు.

ఏన్కూరు,ఏప్రిల్ 23, ప్రభాత వార్త :

20262027 విద్యా సంవత్సరం నుండి మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా బాయ్స్ హాస్టల్ ను త్వరలో ప్రారంభిస్తున్నామని ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు తెలిపారు.ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకో టి సింహాచలం..సిబ్బంది కలిసి ఖమ్మం జిల్లాలోని శెట్టిపల్లి నారాయణ..బసవ మ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్..గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వ రావుని కలిసి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం..ద్వితీయ సంవత్సరం ప రీక్ష ఫలితాలలో జూనియర్ కళాశాల విద్యార్థిని..విద్యార్థులు సాధించిన అ త్యుత్తమ మార్కుల ఫలితాలను ఆయనకు వివరించారు.ఖమ్మం జిల్లా ఇం



టర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు..ఖమ్మం గ్యాస్ట్రోఎంట్రాల జిస్ట్ శెట్టిపల్లి నాగేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులు సాధించిన ఫలితాలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.ఈసందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ జూ నియర్ కళాశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని ఆయన కోరా రు.ప్రైవేట్ జూనియర్ కాలేజీల కంటే..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదు వు కుంటున్న విద్యార్థులు పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తు న్నారని ఆయన అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే ఉచితంగా నా ణ్యమైన ఇంటర్మీడియట్ విద్య అందుతుందని..అనుభవిజ్ఞులైన అధ్యాపకు లు..అత్యంత ఆధునికమైన లేబరేటరీలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరములోకి స్వాగతిస్తున్నాయని ఆయన పే ర్కొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరడం వల్ల ఏలాం టి ఫీజులు ఉండవని ఆయన అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వి ద్యార్థులు చేరి..తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాల ని ఆయన కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచే బాధ్యత అధ్యాపకులు..తీసుకోవాలని ఆయన అన్నారు.కళాశాల పరిసర ప్రాంతాల లోని పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను జూనియర్ కళాశాలలో చే ర్పించాలని ఆయన అన్నారు.ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో బాయ్స్ హాస్టల్ ను ప్రారంభిస్తున్నామని విద్యార్థులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వ జూని యర్ కాలేజీలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడమే కాకుండా విద్యార్థుల పట్ల వ్యక్తి గత శ్రద్ధను చూపుతున్నట్టు ఆయన తెలిపారు.జిల్లాలో ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అత్యుత్తమైన ఫలితాలు సాధించిం దని..కాలేజీ అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు.. కిషోర్,శివ, నవీన్,లావణ్య,తదితరులు పాల్గొ న్నారు.

## 100 పడకల ఆసుపత్రికి భూమి సర్వే పూర్తి

వర్ధన్నపేట/ఏప్రిల్ 23 ప్రభాత వార్త

వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల ఆధునిక ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు పడ్డాయి. ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు నేడు భూ సర్వే నిర్వహించారు. వర్ధన్నపేట సర్వేయర్ గీత, జీపీవో రమేష్ బృందం నిర్వహించిన సర్వేలో 7.9 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ అతి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే స్థానికులకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, కమ్లి కీమా నాయక్, వాణి కుమారస్వామి, ఈగ దామోదర్, నందిపాక భాస్కర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రైతు కల్లాల్లో గింజలున్నా.. కంచంలో మెతుకుల్లేవు.

## .మొక్కజొన్న రైతును నిలువునా ముంచుతున్న ప్రభుత్వ విధానాలు..

## అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం



కొణిజర్ల ఏప్రిల్ 23(ప్రభాత వార్త)

:దాదాపుగా నెల నుంచి మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం 2400 మద్దతు ధర ప్రకటించింది. సంతోషమే కానీ ఒక రైతు ఉదాహరణకు 50 కింటాలు ఒక ఎకరంకు పండిస్తారు, అందులో 26 కింటాలే మేము కొనుగోలు చేస్తాము అని ప్రభుత్వం బహిరంగంగానే ప్రకటించింది. అంటే ప్రభుత్వం ఆకలి అయ్యే మనిషికి సగం అన్నమే వడ్డిస్తాం, మేము కడుపునిండా అన్నం పెట్టం అన్నట్లుగా ఉంది ప్రభుత్వ నిర్ణయం.ప్రతిరోజు జిల్లాల మంత్రులు అధికారులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూనే ఉన్నారు, రైతు ధాన్యం మొత్తం కొంటామని ఎక్కడ హామీ ఇవ్వట్లేదు. అందువల్ల రైతు మెజార్టీ ధాన్యాన్ని ప్రైవేట్ పరంకు అమ్ముకోవాల్సి వస్తుంది వీధి దారుణమైన విషయం.మరో పక్క ఆరుబాటంగా రైతుల మొక్కజొన్నలను మేము కొంటామని చెప్పి కొనుగోలు కేంద్రాలను ప్రకటించింది కానీ అనేక కొర్రీలు పెట్టి కొనుగోలు అంతంత మాత్రమే జరుగుతున్నది ఒకటి ఆధార్ కార్డు రెండోది ఆన్లైన్లో చేపించాలని మొక్కల్లో తేమశాతం ఇట్లా అనే గొర్రెలు పెట్టడం వల్ల రైతు అన్ని భరించినా కూడా ప్రభుత్వం కొనుగోలు అంతంత మాత్రమే ఉన్నది ఈ అవకాశం చూసుకుని ప్రైవేటు వ్యాపారులను రైతులు ఆశ్రమిస్తే ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు.రైతు ప్రభుత్వం అని చెప్పుకునే చివరి గింజవారికి మేమే కొంటాముచెప్పుకునే ప్రభుత్వం రైతులు వైపు ఉందా ప్రైవేటు వ్యాపారస్తులకి ఉపయోగపడేటట్లుగా ఉన్నదా అనేది రైతుల ప్రశ్నందుకనే మేము అంటున్నాం ఎలాంటి షర్తు లేకుండా ముక్కుముడిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.మొక్కజొన్న సమస్యల పైన అనేక రైతు సంఘాలు సామాజికవేతలు అనేకపార్టీలు అఖిల భారత రైతు కూలీ సంఘంలు నెల రోజుల నుంచి వివిధ దశలలో మండల కేంద్రాలు కలెక్టర్ ఆఫీసులో సహకార సంఘాల ఆఫీసుల ముందుఇతర రోడ్ల పైన అనేక పోరాటాలు ఆందోళన నిరసనలు ప్రకటనలు తెలియజేసిన కూడా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదనేది మనకు అర్థం అవుతుంది ఇంకా ఏ రకమైన ఆందోళన చేయాలో రైతాంగానికి అర్థం కావట్లేదు అనేది గుర్తుపెట్టుకోవాలి ప్రభుత్వంఇక హైబ్రిడ్ మొక్కజొన్న పరిస్థితి మరి దారుణంగా ఉంది.మొక్కజొన్న సమస్యల పైన ముందుగానే రైతులకు ఎలాంటి నష్టం జరపవద్దనివిత్తనాలు వేసినప్పుడే మా అఖిలభారత రైతు సంఘం తరఫున వేసి రైతుల వద్దకు పోయి ప్రచారం చేసాము.కనీసం 45 రోజులుగా వస్తున్నది రవాణస్వీకారం లారీలు లేవని పక్షమాసియాలో యుద్ధం వల్ల గ్యాస్ సప్లై లేదని కంపెనీలు కొర్రీలు పెడుతున్నావిఆర్గనైజర్లు సభా ఆర్గనైజర్లు పుట్టగొడుగుల పుట్టగొచ్చారు ఇందులో రైతు బాధలు తెలియని వాళ్లు కూడా ఉన్నారు. అందిన కాడికి రైతులను దోచుకునే వాళ్లే ఎక్కువ ఉన్నారు అనేది రైతుల అభిప్రాయం.మొదటి విత్తనం వేసిన దగ్గర్నుంచి రైతులకు కష్టాలే రైతుకి కంపెనీలు ఎగరానికి 20 వేల రూపాయల పెట్టుబడి పెడుతున్నది నీటి వనరు సారవంతమైన భూములు కష్టించి అదనపు పంటని పండిస్తున్న రైతులు కౌ కౌవులు రైతులు తమ శక్తిని సర్వం వడ్డీ కోతుల నుంచి పందుల నుంచి రేయ్అనక పగులనక కష్టపడి పెట్టుబడులు పెట్టి పండించి రైతుకు పంటని కోసినాక నెలల తరబడి డబ్బులకి తిప్పుతున్నారు గత 2025 డబ్బులు కూడా ఇంతవరకు రైతులకు ఇవ్వానీ కంపెనీలు ఉన్నాయి ఈ సంవత్సరం కూడాపక్షమాసియా దేశాలలో యుద్ధాల వల్ల మొక్కజొన్న కంపెనీలకు చెందిన డ్రయర్సకు విత్తనాలను తరలించి గ్యాస్ ద్వారా గింజలో ఉన్న త్యామశాతాన్ని 11 తగ్గిస్తారు గ్యాస్ కొరత వల్ల గింజ ధాన్యాన్ని నిలి పేస్తున్నా మనీ కంపెనీ వాళ్ళు చెప్తున్నారు.కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఏమో మనకు గ్యాస్ కొరత లేదు మనకు పెట్రోల్ కొ రత లేదు అని చెబుతున్నది ఈ వంక తోటి ఆర్గనైజర్లు సభా ఆర్గనైజర్లుకాటాలైనాక నెలల తరబడి డబ్బులు రావట్లేదని నా నా ఇబ్బందులు పెట్టే పరిస్థితి ఉన్నది అనేది ప్రభుత్వం గుర్తించాలని ఏ పంట రైతు పండించిన కూడా ప్రభుత్వం వ్యవసాయ అధికారులే బాధ్యత వహించాలి అనిరైతుల భావన మొక్కజొన్న విత్తనాలు ఇచ్చేటప్పుడు ఎకరానికి కావాల్సినంత పెట్టుబడి మీ మే పెడతాము కాట అయిన వెంటనే డబ్బులు చెల్లిస్తాము అని అనేక మాయమాటలు చెప్పి పంట వాళ్ళ చేతికి పోయినాక నెలల తరబడి తిప్పుకుంటున్నారు.నాటు మొక్కజొన్న రైతు మొక్కజొన్న ఇరిసి నెల రోజులు కావస్తున్న క లాల్లోనే ఆరబోసి రేయ్ అనక పగలానక ఎండకి వానకి రైతు ఉక్కిరి బిక్కిరి అవి ప్రభుత్వానికి అమ్ముకోవటానికి వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.రైతు బహిరంగ దోపిడీకి గురవుతున్నాడు. మొక్కజొన్న కోతలు అవి పంట ఇంటికి వచ్చే సమయానికి ధర గిట్టుబాటు కాకపోవడం రైతులకు శాపంగా మారింది ప్రభుత్వం మద్దతు ధర 2400 రూపాయలు ఇచ్చి న్నప్పటికీ నాణ్యత లోపం పేరుతో 1600 నుంచి 1800 వరకు మధ్య దళారీలు కొనుగోలు చేస్తున్నారు ఒక రైతు కింటాకు సుమారు 600 నుంచి 800 వరికి నష్టపోతున్నా మనీ పెట్టుబడి శ్రమ ఖర్చులు కూడా రావటం లేదనిరైతులు చెబుతున్నారు ఒక రైతు 100 కింటాలు నుండి 600 కింటాలు వారికి పంట పండిస్తున్నారు మన జిల్లాలో సారవంతమైన నీటిపారుదల భూములు ఉన్నాయి భూములకు తగ్గట్టు రైతులు రేయి అనక పగలనకా కష్టించి శరీరంలోని రక్తాన్ని చెమటగా మార్చి పంట పండించే రైతులు పుష్పలంగా ఉన్నారు అనేది ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలి.ప్రభుత్వం ఎన్నికల ముందు రైతు శ్రేయస్సే మా శ్రేయస్ అని రైతు లేనిదే మేము లేవమని అసలు మా ప్రభుత్వమే రైతు ప్రభుత్వం అని ప్రగల్ బాలు పలికిన ప్రభుత్వం మా ప్రభుత్వం చివరి గింజ వారికి కొంటాదని చెప్పి మద్దతు ధర క్వింటాలకు 2400 ప్రకటించి కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేసి 20 రోజులు పైచిలు కైనా ఇంతవరకి కొనుగోలు సాఫీగా జరగట్లేదు. ప్రభుత్వం పైన చెప్పినట్లు కాకుండా మాట మార్చింది మా ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చింది వాస్తవమే గాని రైతులు ఎగరంకు 50 కింటాలు పండిస్తే మాత్రం మా ప్రభుత్వం మాత్రం 26 క్వింటాలే కొనుగోలు చేస్తుందని మాట మార్చారు మరి మిగతా సగం పంటనే ఎవరకు కొనుగోలు చేయాలి? మధ్య దళారీలకు రేటు తగ్గించి అమ్ముకోవాలా? ప్రభుత్వమే చెప్పాలి రైతుల ప్రశ్నిల్లాలో రబీలో రైతులకు మొక్కజొన్న ప్రధానమైన పంట అని జిల్లాలో కొణిజర్ల, బోనకల్, చింతకాని, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, రఘునాథపాలెం, కారేపల్లి, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, సత్తుపల్లి, వేముసురు మండలాల్లో నాటు మొక్కజొన్న సుమారు ఖమ్మం జిల్లాలో లక్ష 70వేల ఎకరాలు భద్రాది కొత్తగూడెం జిల్లాలో 73 వేల ఎకరాలు ఉమ్మడి జిల్లాలో 2. లక్షల43 వేల ఎకరాలు రైతులు సాగు చేస్తారని ఉమ్మడి జిల్లాలో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారని సాగు సమయంలో రైతులు పెట్టుబడులు కూలీలు రైతు కుటుంబం మొత్తం శారీరక శ్రమ సాగు సమయంలో రైతు పంటను చూసి ఆనంద పడుతూ పెట్టుబడి శ్రమని కూడా మరిచిపోయేవాడు చివరకు పంట చేతికి వచ్చినాక పంట అమ్ముకునే సమయంలో రైతు కళ్ళల్లో ఆనందం లేదు కంటి నిండా నిద్ర లేదు దిగుబడి ఎక్కువ వస్తుందన్న ఆనందం లేదు పంట కొనుగోళ్లు వచ్చేసరికి నిరాశ అప్పులు శ్రమ అన్ని గుర్తు తెచ్చుకొని కన్నీళ్లే మిగిలింది.రైతుకు కల్లాల్లో గింజలున్నవి..రైతన్న కంచంలో మెతుకుల్లేవు అనే అన్నదాత బతుకు పాట గుర్తుకొస్తుంది.మన జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు చివరి గింజ వరకు ప్రభుత్వమే కొంటుదని చెప్పినప్పటికీ ఆచరణలో అమలుకు పూనుకోవటం లేదు ప్రచార ఆర్భాటాలే తప్ప రైతు పండించిన పూర్తి పంటని కొనుగోలు చేయటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ఇందుకు బాధ్యత వహించాలన్నారు. పంట పండించాలంటే రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నారని రైతుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదని బలమైన విమర్శ ఉన్నది. యురియా కొరత కల్తీ విత్తనాలతో అతివృష్టి అనావృష్టి లతో రైతు పంట పండించి అమ్ముకోబోయేసరికి నాన్న ఇబ్బందులు పడాల్సి వస్తుంది అనేది రైతు భావన ఆరుకాలం కష్టపడి పెట్టుబడులు కుటుంబశారీరక శ్రమ కౌవులు అనేక రకాల పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తే రైతు ధైర్యంగా గిట్టుబాటు రేటుకు గింజని అమ్ముకునే పరిస్థితి రైతుకులేదు రైతులు పంటని ఆరబోసుకోవటాన్ని స్థలాలు కప్పటానికి పట్టాలు వర్షం వచ్చిన గాలి వచ్చిన పంటవి పోగు చేసుకోవాలి మళ్లీ తెల్లారి పంటని ఆరబోయాలి ఆ సమయంలో గాలికి వానకి ధాన్యం తడిసిన సందర్భాలు నిత్యం జరుగుతూనే ఉంటాయి.ప్రధానమైన పంటల్లో మిర్చి. పత్తి ఈ రెండు పంటలు రాష్ట్రంలో ప్రధానమైన పంటలు గత ఐదు సంవత్సరాలుగా చీడ పీడ అనేక రోగాలతో మిర్చి పత్తి పంటలుదెబ్బ తింటున్నవి ముఖ్యంగా కల్తీ ఎరువులు కల్తీపురుగుమందులు నాణ్యమైన విత్తనాలు.నాణ్యత తగ్గి రేట్లు పెరగటం వల్ల కౌవులు భూమి కౌవులు పెరగటం వల్లరైతులు పంటకి గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు పూర్తిగా 10 సంవత్సరాల కాలంలో ఎక్కువ దెబ్బ తిన్నారు మరి ముఖ్యంగా అమెరికా వ్యవసాయ వాణిజ్య ఒప్పందాలవల్ల అమెరికా వాడు ఎలాంటిపన్నులు కట్టకుండా మన దేశంలో తక్కువ రేట్ కి వాడి పత్తిని తీసుకువచ్చి మన దేశంలో తక్కువ రేట్ కి అమ్మటం వల్ల మనపత్తికి బొత్తిగా గిట్టుబాటు ధరను కోల్పోవడం జరిగింది విధి మన రైతుకి కోలుకోలేని దెబ్బగా మనము భావించాలి.మిర్చి గత ఐదు సంవత్సరాలుగా దిగుబడి రావటం లేదు అనేక రోగాలు సంక్రమించాయి గతంలో మిర్చి పత్తి పంట వల్ల రైతులు కళ్ళల్లో ఆనందం ఉండేది బొత్తిగా ఈ పంటలు దెబ్బ తినడం వల్ల రైతులు గత ఐదు సంవత్సరాలుగా మొక్కజొన్న సీడ్ నాటు మొక్కజొన్ననే ఎంచుకొని పంట దిగుబడి వచ్చేటట్లుగా రైతు కష్టపడుతున్నాడు. రేటు కూడా ఆశాజనకంగా ఉన్నదని రైతు మొక్క పంటనే నమ్ముకున్నాడు మొక్కజొన్నని పండియటమంటే చిన్న పిల్లవాడిని ఎట్ల పెంచుకుంటామో అట్లనే నీళ్ల మందులు ఎరువులు వేసుకుంటూ సందర్భాన్ని బట్టి పెంచుకోవాలి దిగుబడి ఎంత వచ్చినా కష్టం మీదనే ఆధారపడి మొక్కజొన్న పంట ఉంటది ఇంత చేసినా కూడా రైతుకి శ్రమక తగ్గ ఫలితం ఉంటం లేదని రైతు భావప్రధానంగా ఈరోజు రైతు మొక్కజొన్న పంట లేకపోతే రైతు అప్పుల నుంచి బయటపడే పరిస్థితి లేదు అందుకని కష్టనష్టాలను ఓర్చుకొని పెట్టుబడులను శ్రమను ప్రకృతిని అధిగమించి చాడు, ఈ మొక్క పంటకి నిరంతరం నీళ్ల ఉండాలి రైతు చేనుకి రేయ్అనకా పగలనక కోతులు పందులు కాపులాలు రోగాల నుంచి పంటను కాపాడుకోవాలి. ఈ సందర్భంగా పాములు పురుగులు తేళ్లుకాటేసి చనిపోయిన రైతులు కూడా ఉన్నారు. ఈ పంటని కోపియ్యాలంటే చాకిరి ఖర్చు అధికంగా ఉంటది ఎకరంకు పదివేల నుంచి 20 ఏళ్ల వరకు పంట కోపీయటానికి ఖర్చు కూడా అవుతుంది సుమారు ఎకరంకు 50 వేల రూపాయలు ఖర్చు వస్తదనేది రైతు లెక్క పత్తి మిర్చి తో పాటు మొక్కజొన్న కూడా గిట్టుబాటు ధర లేకపోతే రైతు పరిస్థితి చెట్టు ఎక్కి చేతులు విడిచినట్టే పరిస్థితి ఉంటదని రైతు భావన అందుకనే రైతు బాధలు ప్రత్యేక దృష్టి తోటి ప్రభుత్వం చూడాలనేది రైతుల ఆలోచ మొక్కజొన్న పంట ఏమాత్రం పంట దిగుబడిదెబ్బతిన్న గిట్టుబాటు ధర లేకపోయినా రైతు అప్పులు పాలు అవ్వాల్సిందే కొంతమంది రైతులు అవమానాలకు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మన రైతులకు ఒక విషయం చెప్పదలుచుకుముమన నష్టాలకు మన కష్టాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అనేది మీరు గుర్తుపెట్టుకోవాలి.అందుకనే రైతాంగం పోరాటాలలోకి రావాలి ఒక ప్రజాఉద్యమంగా రైతాంగ ఉద్యమం ముందుకు రావాలిఅప్పుడే పాలకులు ఈ దేశానికి అన్నం పెట్టే రైతులకు తలవంచినప్పుడే రైతాంగం అప్పుల నుంచి ఆత్మగౌరవంగా బయటపడతారు అనేది రైతాంగం ఆలోచించాలి. ఆత్మహత్యలు పరిష్కారం కాదు. పోరాటాలే పరిష్కారం.

## కేంద్ర గ్రంథాలయంలో ప్రపంచ పుస్తక కాపీరైట్ దినోత్సవ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :

ప్రపంచ పుస్తక, కాపీరైట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయం పఠన సంస్కృతి, మేధో చైతన్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఉపన్యాసం పుస్తక ప్రదర్శనతో కూడిన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించింది. పుస్తక ప్రదర్శనను కేయు న్యాయకళాశాల ప్రిన్సిపాల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు డా.ఎన్.సుదర్శన్ కేంద్ర గ్రంథాలయం ప్రాంగణంలో ప్రారంభించారు. వివిధ విభాగాలకు చెందిన విస్తృతమైన పుస్తకాలు ప్రదర్శించబడగా, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన కాపీరైట్ చట్టాల ప్రాముఖ్యతపై వివరించారు. ఇంటర్నేషనల్ నేచరోపతి లైబ్రరీ అండ్ రీసెర్చ్ సెంటర్ స్థాపకుడు, మనోవిజ్ఞాన శాస్త్ర ప్రొఫెసర్ ప్రొ.జి.రామేశ్వరం ప్రత్యేక ఉపన్యాసం అందించారు. కేంద్ర గ్రంథాలయ బాధ్యతలు నిర్వహిస్తున్న డా.బి.రాధికారాణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ పుస్తక దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. వందన సమర్పణ టి.జావేర్ చేశారు. ఈ కార్యక్రమంలోరాజు, బ్రహ్మాచారి, శ్రీనివాస్, రవీందర్, చంద్రమోహన్, నవీన్ తదితర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

